18వ
సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
మంగళవారం,15 ఏప్రిల్ 2025 8 పేజీలు


# సచివాలయ ఉద్యోగుల నిర్వాకం

## అంబేద్కర్ పుట్టినరోజు గాంధీ చిత్రపటం ఎందుకు?



**నరసాపురం రూరల్,మేజర్‌న్యూస్:** ప్రపంచమంతా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ పుట్టిన రోజు సోమవారం ఘనంగా నిర్వహించారు. విగ్రహాలు ఆవిష్కరణ,విగ్రహాలను పూలమాలతో అలంకరించటం, ర్యాలీలు, సభలు,సమావేశాలు ఏర్పాటు చేశారు. దేశం కోసం అంబేద్కర్ సేవలను కొనియాడుతూ ప్రసంగాలు చేశారు. కానీ మండలంలోని కొప్పర్రు గ్రామంలో సచివాలయ ఉద్యోగులు అంబేద్కర్ పుట్టినరోజు ఆయన చిత్రపటంతో పాటు, గాంధీజీ చిత్రపటం కూడా ఏర్పాటుచేసి పూల మాలలు వేశారు. పరిజ్ఞానం లేని వారు, చదువు లేని వారు ఈ పని చేశారంటే అర్థం ఉంటుంది. సచివాలయాల్లో ప్రభుత్వ ఉద్యోగాలు చేస్తున్న వ్యక్తులు ఒకరి పుట్టినరోజున మరొకరి చిత్రపటం పెట్టడం చర్చనీయాంశంగా మారింది.

తరువాయి 2లో..

## అంబేద్కర్ జీవితం

# అందరికీ ఆదర్శం

### నివాళులర్పించిన కేంద్రమంత్రి శ్రీనివాస వర్మ





**భీమవరం,మేజర్‌న్యూస్ :** రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జీవితం అందరికి ఆదర్శప్రాయమని కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ అన్నారు. సోమవారం పశ్చిమ గోదావరి జిల్లా భీమవరం ప్రకాశం చౌక్ వద్ద భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 135వ జయంతి ఉత్సవ కార్యక్రమంలో కేంద్ర ఉక్కు భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతిరాజు శ్రీనివాస వర్మ పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా కేంద్ర మంత్రి శ్రీనివాస వర్మ మాట్లాడుతూ న్యాయవాదిగా, ఆర్థికవేత్తగా, రాజకీయవేత్తగా, సామాజిక సంస్కర్తగా, రాజ్యాంగ నిర్మాతగా భారతీయుల గుండెల్లో ఎప్పటికీ నిలిచిపోయే మహనీయుడు డాక్టర్ భీమ్‌రావ్ అంబేద్కర్ అన్నారు. అంబేద్కర్ వేసిన దారిలో దేశ అభివృద్ధి కోసం సామాజిక న్యాయం కోసం బీజేపీ ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ఆమహనీయుని స్మరించుకుంటూ వారి ఆశయాల నెరవేర్చేందుకు ప్రతి ఒక్కరు కృషిచేయాలనిఅన్నారు. ఈ కార్యక్రమం లో మంత్రి వెంట ఏపీఐఐసీ చైర్మన్,టీడీపీ జిల్లా అధ్యక్షులు మంతెన రామరాజు, బీజేవైఎం జిల్లా అధ్యక్షులు కలిదిండి వినోద్ వర్మ,బిజెపి భీమవరం మండల అధ్యక్షులు అడబాల శివ, పెద్ద సంఖ్యలో కూటమి నాయకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధన దిశగా పని చేస్తున్న

# కూటమి ప్రభుత్వం

### - రాష్ట్ర వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** డా.బి.ఆర్. అంబేద్కర్ 134వజయంతి సందర్భంగా ఏలూరు పాత బస్టాండ్ సెంటర్ సమీపమున ఉన్న డా.బి.ఆర్. అంబేద్కర్ కాంస్య విగ్రహానికి రాష్ట్ర వైద్య ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి వై.సత్యకుమార్ యాదవ్ పూలమాలవేసినివాళులుఅర్పించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి), జెడ్పి చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ,శాసన సభ్యులు చింతమనేని ప్రభాకర్, ఆర్.టి.సి. విజయవాడ జోనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు డా.బి.ఆర్.అంబేద్కర్ కాంస్య విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు. మంత్రి సత్య కుమార్ యాదవ్ మాట్లాడుతూ డా.బి.ఆర్. అంబేద్కర్ ఆశయ సాధన దిశగా ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారాచంద్రబాబు నాయుడు సారధ్యంలో కూటమి ప్రభుత్వం పని చేస్తుందన్నారు. దేశంలో రాజ్యాంగం ద్వారానే సమర్ధవంతమైన పరిపాలన సాగుతోందని, అభివృద్ధి సంక్షేమ పథకాలు అమలు జరుగుతున్నాయంటే దానికి కారణం డా.బి.ఆర్ అంబేద్కర్ మార్గదర్శ కాలవల్లేనని ఆయన పేర్కొన్నారు. గత కాంగ్రెస్ ప్రభుత్వం 75 సార్లు రాజ్యాంగ సవరణ చేసిందని అయితే బడుకు, బలహీన వర్గాలకు మేలు చేసే ఏఒక్క సవరణ చేయలేదన్నారు. కార్యక్రమంలో మాజీశాసన సభ్యులు అంబికా కృష్ణ, డిప్యూటీ మేయర్లు పప్పు ఉమా మహేశ్వర రావు, వందనాల దుర్గాభవాని, పలువురు కార్పోరేటర్లు, డిఎంహెచ్ఓ డా.ఆర్.మాలిని. డిసిహెచ్ఎస్ డా.పాల్ సతీష్‌కుమార్ తదితరులు కూడా పాల్గొన్నారు.

# గొప్ప రాజనీతిజ్ఞుడు

## డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్

### - రాష్ట్ర ఉప శాసన సభాపతి రఘురామ కృష్ణంరాజు



**భీమవరం,మేజర్‌న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌జయంతి సందర్భంగా సోమవారం భీమవరం అంబేద్కర్ సర్కిల్ నందు వున్న విగ్రహానికి రాష్ట్ర ఉప శాసనసభ పతి కనుమూరి రఘురామ కృష్ణంరాజు, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా ఎస్పీ అద్నాన్ నయీమ్ అస్మి,పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా ఉపసభాపతి రఘు రామ కృష్ణంరాజు మాట్లాడుతూ బడుగు,బలహీనవర్గాల అభ్యున్నతికి తోడ్పడిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్అంబేద్కర్ అన్నారు.

తరువాయి 2లో..

## అంబేద్కర్ విగ్రహ స్లాబ్ నిర్మాణంలో

# మంత్రి రామానాయుడు శ్రమదానం







- అంబేద్కర్, జగజ్జీవన్ రామ్ విగ్రహాలన్నిటికీ దశల వారీగా నిర్మాణాలు
- అంబేద్కర్ స్ఫూర్తితో రాజకీయాల్లోకి వచ్చా
- చింతపర్రు అరుంధతి పేటలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు

**పాలకొల్లు,మేజర్‌న్యూస్:** స్థానిక చింతపర్రు అరుంధతిపేటలో అంబేద్కర్ విగ్రహ స్లాబ్ నిర్మాణపనుల్లో సోమవారం మంత్రి రామానాయుడు శ్రమదానం చేశారు. భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా విగ్రహ స్లాబ్ నిర్మాణ పనుల్లో ఆయన స్వయంగా పాల్గొన్నారు. ముందుగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. స్లాబ్‌నిర్మాణ పనులను ఆ ప్రాంత ఎస్సీ నాయకులతో కలిసి కొబ్బరికాయ కొట్టి పనులను ప్రారంభించారు. స్లాబ్ సెంట్రింగ్ పనుల్లో మంత్రి రామానాయుడు స్వయంగా పైకి ఎక్కి చెక్కలు అమర్చి, మేకులు కొట్టే పని చేశారు. ఐరన్ కటింగ్ చేసి భుజంపై ఎత్తుకొని పనుల వద్దకు చేర్చారు. మండుటెండను సైతంలెక్కచేయకుండా సెంట్రింగ్ కార్మికులతో పనిలో మమేకమయ్యారు. మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన తొలినాళ్ళల్లో ధర్మారావు ఫౌండేషన్ ఆధ్వర్యంలోతొలిగా ఆర్య పేటలో అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాల

తరువాయి 2లో..

# అంబేద్కర్ ఆశయ సాధనలో భాగస్వాములు కావాలి

**– కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ పిలుపు**



**భీమవరం,మేజర్ న్యూస్ :** జిల్లా కలెక్టరేట్ పీజీఆర్ఎస్ సమావేశ మందిరంలో జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతోత్సవాల్లో సోమవారం కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ సహాయ మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. తొలుత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస్ వర్మ, జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి, జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి పూలమాలలు వేసి, జ్యోతిని వెలిగించి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి భూపతి రాజు శ్రీనివాస వర్మ మాట్లాడుతూ భారత రాజ్యాంగ నిర్మాతగా, ఆర్థిక, రాజకీయ, సామాజికవేత్తగా అనేక కోణాలలో భారతదేశ ప్రజల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అనడంలో ఎటువంటి సందేహం లేదు. చిన్ననాటి నుండి అంటరానితనానికి వ్యతిరేకం, దళితులను దూరం పెట్టే ఆలోచనలకు వ్యతిరేకంగా వారిని చైతన్యపరిచి దళితులకు పెద్ద ఎత్తున స్థానం కల్పించిన వ్యక్తి అంబేద్కర్ అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఒక దళిత సామాజిక వర్గానికి చెందిన వ్యక్తిగా మనం ఎవరం ఆలోచన చేయకూడదు, వారు బుద్ధిజంను కూడా స్వీకరించడం జరిగిందన్నారు.జిల్లా కలెక్టర్ చదలవాడ నాగరాణి మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జీవితంలో ఎన్నో కష్టాలు, ఇబ్బందులను ఎదుర్కొని ఒక మహోన్నత దివ్య శక్తిగా మన మధ్యకు వచ్చి భారతీయులను కొని యాడారు. మహిళల హక్కుల కోసం కృషి చేసి, వారు విద్య ద్వారా ఎద గాలని కోరుకున్న గొప్ప వ్యక్తి అన్నారు. జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ అద్నాన్ నయీం అస్మి మాట్లాడుతూ అందరికీ సమాన హక్కులు కల్పించాలని ధ్యేయంతో రాజ్యాంగాన్ని రచించి భారతదేశానికి అందించిన గొప్ప వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అన్నారు. వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు వారి బాటలో పయనించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాల మహానాడు అధ్యక్షులు నన్నేటి పుష్ప రాజ్, డివిఎంసి సభ్యులు చీకటిమిల్లి మంగరాజు, పొన్నమండ బాలకృష్ణ, జిల్లెళ్ళ సత్య సుధామ, న్యాయవాది చాకూరి జయరాజు,రాష్ట్ర ఏపిఐఐసి చైర్మన్ మంతెన రామరాజు, డిఆర్ఓ మొగిలి వెంకటేశ్వర్లు, ఆర్డీవో కె.రాహుల్ కుమార్ రెడ్డి, జిల్లా సాంఘిక సంక్షేమ శాఖ అధికారి బి.వి.ఎస్.బి రామాంజనేయ రాజు, జిల్లా ఎస్సి వెల్ఫేర్ అధికారి డి.పుష్ప రాణి, జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ ఎ.వరప్రసాద్, జిల్లా పరిశ్రమల శాఖ అధికారి యు.ముంగపతి రావు, జిల్లా అగ్నిమాపక శాఖ అధికారి బి.శ్రీనివాసరావు, జిల్లా గృహ నిర్మాణ శాఖ అధికారి జి.పిచ్చయ్య, మాల మహానాడు రాష్ట్ర కార్యదర్శి ఎన్.సువర్ణరాజు,జిల్లా అధ్యక్షుడు ఇంటి సుందర్ కుమార్, రాష్ట్ర రెల్లి సంఘం ఉపాధ్యక్షులు బొచ్చ ధర్మారావు, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర మీడియా విభాగం ఎన్.రాజేష్, మాన్యువల్ స్కావెంజర్స్ సభ్యులు సాయి దుర్గ, సంఘాల నాయకులు జి.సూర్య వరప్రసాదరావు, ఎన్.సాల్మాన్ రాజు,తెన్నేటి జగ్జీవన్,ఏఎస్ డబ్ల్యూ ఓ సిహెచ్.భానుమతి, సూపరింటెం డెంట్ ఎస్.ఎన్.వి.సత్యనారాయణ, వసతి గృహ సంక్షేమ అధికారులు, కళాశాల విద్యార్థిని, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## బ్రహ్మోత్సవాలలో తీర్థ ప్రసాదాలు స్వీకరించిన భక్తులు



**నరసాపురం,మేజర్‌న్యూస్ :** శ్రీ ఆదికేశవ ఎంబర్ మన్నారు స్వామి వారి దేవస్థానం బ్రహ్మోత్స వాలలో భాగంగా ఆదికేశవ స్వామి అలంకర తిరుమంజనం స్థానా చార్యులు వెంకటాచార్యులు, ప్రధాన అర్చకులు పెద్దింటి మోహన రామాచార్యులు సోమవారం జరిపిం చారు. శ్రీ ఆది కేశవ స్వామివారు ఉత్సవాల్లో భాగంగా శేషవాహనోత్సవం, హంస వాహనోత్సవం ఆలయ తిరువీధుల్లో వైభవంగా జరిగింది. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ పుప్పాల వెంకటకృష్ణ రావు, కార్య నిర్వహణ అధికారి ఆర్‌వివిఎస్ రామచంద్ర కుమార్ పాల్గొన్నారు.భక్తులు తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌కు బిసి నేతల నివాళులు



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా పాత బస్టాండ్ సెంటర్ వద్ద గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఏపీ బీసీ ఓబీసీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ రాష్ట్ర గౌరవ అధ్యక్షులు ఎస్ పి ఆర్ విటల్ కుమార్ నివాళులు అర్పించారు.

వీరితో పాటు పామర్తి యేసు రాజు,జిల్లాఅధ్యక్షులు రాంబాబు, మట్టా నాగేంద్ర,ఎం.వి సుబ్బారావు, విజయ్ కుమార్ ,వి ప్రవీణ్ మీరా,మోహన్ కృష్ణ ,తదితరులు పాల్గొన్నారు.

## కాపు సేవా సమితి ఆధ్వర్యంలో అంబేద్కర్ జయంతి

**పాలకొల్లు,మేజర్‌న్యూస్ :** భారత రాజ్యాంగ రూపకర్త, బడుగు బలహీన వర్గాల ఆశజ్యోతి పేదల అభ్యున్నతికి పాటు బడిన మహనీయులు డా.బి.ఆర్. అంబేద్కర్ జయంతి సందర్భముగా వారికి భారతీయ కాపు సేవ సమితి పాలకొల్లు కార్యాలయం లో ఘననివాళులు అర్పించిన భారతీయ కాపు సేవా సమితి జాతీయ అధ్యక్షులు కాలవ వెంకటేశ్వరరావు (కన్నా) జాతీయ మహిళా కన్వీనర్ వన్నెంరెడ్డి భవాని పాలకొల్లు నియోజకవర్గ ఉపాధ్యక్షులు నేదునూరి నరసింహారావు రాష్ట్ర క్రమశిక్షణ కమిటీ కన్వీనర్ సుంకర గణేష్ కుమార్ పాల్గొన్నారు,



## వివక్షతకు గురై ఆరాధ్య దైవంగా మారిన అంబేద్కర్ : విప్ బొలిశెట్టి



**తాడేపల్లిగూడెం,మేజర్ న్యూస్ :** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ప్రభుత్వ విప్ బోలిశెట్టి శ్రీనివాస్ ఒకటవ వార్డులోనూ, పార్టీ కార్యాలయం వద్ద అంబేద్కర్ కు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. ఆయా ప్రాంతాల్లో చిన్నారులకు నూతన వస్త్రాలు అందించారు. సామాజిక వివక్షకు గురయిన అంబేద్కర్ నేడు దేశ ప్రజల ఆరాధ్యదైవంగా ఎదిగారని శాసన సభ్యులు బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. ఉన్నత విద్య ద్వారా ఏదయినా సాధించగలమని అంబేద్కర్ నిరూపించారని, విద్యార్థులు ఆయనను ఆదర్శంగా తీసుకో వాలన్నారు. ఆయన రాసిన రాజ్యాంగం ద్వారా వాక్ స్వాతంత్ర్యం లభించిందని గత 5సంవత్సరాలు అరాచకం పై పోరాడ గలిగామని అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేనపార్టీ పట్టణ అధ్యక్షుడు వర్తనపల్లి కాశి, పెంటపాడు మండలం రూరల్ అధ్యక్షుడు పుల్లా బాబి, దళిత సంఘ నాయకులు చాపల రమేష్, పై బోయిన రఘు, పైబోయిన వెంకటరామయ్య, మైలవరపు రాజేంద్రప్రసాద్. తదితరులు పాల్గొన్నారు.

# వ్యక్తి ఆత్మహత్య

**అనుమానాస్పద కేసు నమోదు**



**ఏలూరు, మేజర్ న్యూస్ :** ఏలూరు రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ ప్రాంతానికి చెందిన దాసరి లక్ష్మణ రావు (45) అనే వ్యక్తి ఇంట్లో ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. తన భార్య వేరొక వ్యక్తితో వివాహేతర సంబంధం కొనసాగిస్తూ తనను మోసం చేస్తుందన్న ఆవేదనలో ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు ప్రాథమిక సమాచారాన్ని తెలుసుకున్నారు. కుటుంబ సభ్యులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు ఏలూరు రూరల్ ఎస్సై దుర్గా ప్రసాద్ ప్రస్తుతం అనుమానాస్పదమృతిగా కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## సచివాలయ ఉద్యోగుల నిర్వాకం

మొదటిపేజి తరువాయి

గాంధీజీ పుట్టినరోజు ఎప్పుడైనా అంబేద్కర్ చిత్రపటం ఏర్పాటు చేశారా అంటూ దళిత నేతలు ప్రశ్నిస్తున్నారు. పైగా రాజ్యాంగ రచనసమయంలో అనేక విషయాలపై గాంధీ, అంబేద్కర్‌ల మధ్య ఎన్నో విభేదాలు వచ్చాయి. దళితులకు ప్రత్యేక నియోజకవర్గాలు, రిజర్వేషన్లు, 18 ఏళ్ల నిండిన అందరికీ ఓటు హక్కు తదితర విషయాలపై అంబేద్కర్ గాంధీజీతో విభే దించినట్లు దళిత నేతలు చెప్తున్నారు. గాంధీపై ఉద్యోగులకు అంత ప్రేమ ఉంటే మరో రూపంలో ప్రదర్శించాలి కానీ, అంబేద్కర్ పుట్టినరోజు గాంధీ చిత్రపటం ఏర్పాటు సమంజసం కాదని ఈ ఉద్యోగులపై చర్యలుతీసుకోవాలని దళిత నేతలు కోరుతున్నారు.

## గొప్ప రాజనీతిజ్ఞుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్

మొదటిపేజి తరువాయి

భారతదేశం ఇంత ఐక్యంగా ఉన్నది అంటే ఆయన ప్రవేశపెట్టిన రాజ్యాంగమే కారణమన్నారు. అయన వర్ధంతికి,జయంతికి పరిమితం కాని ఒకే ఒక్క గొప్ప వ్యక్తి అని కొనియాడారు. ఈ రోజున ఆయన విగ్రహం లేని గ్రామం అంటూ లేదని అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ను దేశ ప్రజలందరూ ఇంతగా గౌరవిస్తున్నారంటే ఆయన వ్యక్తిత్వం, సమానత్వం ఆయన రాజ్యాంగంలో చూపించారన్నారు. పేద,బడుగు, బలహీన వర్గాల వారి అభ్యున్నతికి ఎంతగానో కృషి చేశారని అన్నారు. జిల్లా సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా జిల్లా ప్రజలందరికీ శుభాకాంక్షలు తెలిపారు.

ఆ మహనీ యుని ఆశయాల బాటలో ప్రతిఒక్కరు నడవాలని ఈ సందర్భంగా కోరారు.ఈ కార్యక్రమంలో వివిధ దళిత సంఘాలనాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహ స్లాబ్ నిర్మాణంలో మంత్రి రామానాయుడు శ్రమదానం

మొదటిపేజి తరువాయి

స్లాబ్ నిర్మాణ పనుల్లో శ్రమదానం చేశారు. నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారు. ఆరోజే ఆయన నియోజకవర్గంలోని అంబేద్కర్, బాబు జగ్జీవన్ రామ్ విగ్రహాలన్నింటికీ స్లాబులువేసి నీడ కల్పించాలని నిర్ణయం తీసుకున్నారు. అందులో భాగంగానే అంబేద్కర్ జయంతి రోజున విగ్రహ స్లాబ్ పనుల్లో శ్రమదానం చేశారు. ఈ సందర్భంగా మంత్రి రామా నాయుడు మాట్లాడుతూడాక్టర్ బి.ఆర్అంబేద్కర్‌స్ఫూర్తితోనే రాజకీయా ల్లోకి వచ్చానని, తన తండ్రి ధర్మారావు పేరిట ఫౌండేషన్ ఏర్పాటు చేసి సేవాకార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. నియోజక వర్గంలో అంబేద్కర్,బాబుజగజ్జీవన్‌రామ్ విగ్రహాలన్నిటికీ స్లాబ్ నిర్మాణాలను దశల వారీగా పూర్తి చేస్తానని చెప్పారు. గత టిడిపి ప్రభుత్వంలోపాలకొల్లులో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ సామాజిక భవనాన్ని సుందర వనంగా నిర్మిస్తే గత వైసిపి ఐదేళ్లలో కనీసం రంగులు కూడా వేయలేదన్నారు.

మళ్లీ పూర్వ వైభవం తీసుకొచ్చేలా కృషి చేస్తున్నానన్నారు. తాను మూడుసార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యేందుకు ఎస్సీ వర్గాలు అండగా నిలిచారని వీరి రుణం తీర్చుకునేలా పనిచేస్తున్నానని మంత్రి రామానాయుడు తెలిపారు.

ఈ కార్యక్రమంలో నాయకులు సవరపు వెంకటేశ్వర్లు, మెరుపే కిషోర్, కొండేటి బుద్ధుడు, లక్కవరపు పెద్ద శీను, కొండేటి మురళి, భరతల బాలయ్య, ఉప్పు శ్రీను, తానేటి నాగరాజు, సబ్బితి శ్రీకాంత్, వాసా మల్లికార్జున రావు, వీరమల్లు శ్రీనివాస్, తాళం అన్నపూర్ణ, కోడి విజయ భాస్కర్, కొండేటి నరేష్, గుమ్మాపు పెద్దిరాజు, చిర్రా రఘుబాబు, పెచ్చెట్టి బాబు, జీవి తదితర పాల్గొన్నారు.

**వాడవాడలా జయంతి వేడుకలు..**

పాలకొల్లు నియోజకవర్గంలో వాడ వాడలా జరిగిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో మంత్రి రామానాయుడు పాల్గొన్నారు. పాలకొల్లు పట్టణ గాంధీ బొమ్మల సెంటర్, పూలపల్లి అంబేద్కర్ భవనం, పూలపల్లి సెంటర్, 10, 16 వార్డుల్లో, ఆగరు తదితర ప్రాంతాల్లో జరిగిన వేడుకల్లో అంబేద్కర్ విగ్రహానికి మంత్రి రామానాయుడు పూలమాలవేసి నివాళులర్పించారు. కుటమ నాయకులు, ఆయా ప్రాంతాల ఎస్సీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# నవభారత నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ : ఎమ్మెల్యే బడేటి చంటి





**ఏలూరు,మేజర్‌న్యూస్ :** నవభారతాన్ని నిర్మించి దేశాభివృద్ధిని కొత్తపుంతలు తొక్కించేందుకు అవసరమైన ఆస్కారాలను పెంచి భారతీ యులందరికీ భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ మార్గనిర్దేశకులుగా నిలిచారని ఎమ్మెల్యే బడేటి చంటి పేర్కొన్నారు. 3వ డివిజన్ నవాబ్ పేటలోని అంబేద్కర్ కమ్యూనిటీ హాల్లో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో ఎమ్మెల్యే బడేటి చంటి ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. తొలుత అంబేద్కర్ చిత్రపటానికి, కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం సరిపల్లి కిరణ్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కేక్‌ను కట్ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బడేటి చంటిని స్థానికులు ఘనంగా సత్కరించారు. అలాగే హాకీ క్రీడలో రాణిస్తున్న జాలా మౌనిక ను ఎమ్మెల్యే సన్మానించారు. అనంతరం అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేసి 20 సంవత్సరాలు అయిన సందర్భంగా జాలా సుమతి, జాలా బాలాజీ ఆధ్వర్యంలో 200 మంది మహిళలకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎఎంసి ఛైర్మన్ మామిళ్ళపల్లి పార్థసారధి, క్లస్టర్ ఇంచార్జ్ అమరావతి అశోక్,టెలికాం అడ్వైజరీ బోర్డ్ మెంబర్ లంకపల్లి మాణిక్యాలరావు,కో- ఆప్షన్ సభ్యురాలు జాలా సుమతి, నాయకులు ఆర్నేపల్లి తిరుపతి,జాలా బాలాజీ తదితరులు పాల్గొన్నారు. అలాగే స్థానిక వంగాయగూడెం సెంటర్‌లో జరిగిన డాక్టర్ బీఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో ముఖ్య అతిధిగా పాల్గొన్న ఎమ్మెల్యే బడేటి చంటి,అక్కడవున్న అంబేద్కర్ కాంస్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించిన ఆయన, స్వచ్ఛందంగా రక్తదానానికి ముందుకొచ్చిన దాతలను ప్రత్యేకంగా అభినందించారు. అదేవిధంగా మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర మాలల ఫైనాన్స్ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు, నాయకులు జుంజు మోజెస్ తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ప్రశాంతంగా జరుపుకోవాలి



**పోలవరం,మేజర్‌న్యూస్ :**భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి ఉత్సవాలను ఎటువంటి అలజడలు లేకుండా ప్రశాంతంగా జరుపుకోవాలని పోలవరం సి.ఐ బాలసురేష్ బాబు సూచించారు.ఆదివారం మండలంలోని అంబేద్కర్ విగ్రహాలను ఎస్.ఐ.ఎస్.ఎస్.ఎస్. పవన్ కుమార్‌తో కలిసి పరిశీలించారు.జయంతి ఉత్సవాల నిర్వాహకులకు పలు సూచనలు,సలహాలు ఇచ్చారు. కొత్త పైడిపాక అంబేద్కర్ విగ్రహ ప్రాంతంను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ జయంతులు జరుపుకోవడం హర్షించదగిన విషయం అన్నారు.వేడుకలను నిర్వహించే వారు ఎటువంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా చూడవలసిన బాధ్యత ఉందన్నారు.ర్యాలీ చేసేటప్పుడు ఉద్రిక్తలు తలెత్తకుండా సామరస్యంగా జరిగేలా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ర్యాలీ సమయంలో యువకులు గొడవలు పడకూడదని హితవు చెప్పారు. ఏమైనా ఇబ్బందికరమైన పరిస్థితులు తలెత్తితే పోలీసులకు సమాచారం ఇవ్వాలి అన్నారు. అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించి, ఆయన స్ఫూర్తితో ఎదగాలన్నారు.ఈ కార్యక్రమంలో పోలిస్ సిబ్బంది కె.శ్రీనివాస్,కోటి,నవ చైతన్య అంబేద్కర్ యువజన సంఘం అద్యక్షులు ఈర్నాల జాన్,కవల.గంగాధర్,రాపాక వెంకటేశ్వరరావు,బచ్చుల ముత్యాలు,రాపాక గోపి తదితరులు పాల్గొన్నారు.

## రుస్తుం బాధలో అంబేద్కర్ నూతన విగ్రహావిష్కరణ



**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్ :** మండలంలోని రుస్తుంబాద గ్రామంలో సోమవారం అంబేద్కర్ నూతన విగ్రహాన్ని రాష్ట్ర ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జరిగిన సభకు సర్పంచ్ బందెల భారతి అధ్యక్షత వహించారు. సభలో నాయకర్ మాట్లాడుతూ అపురూపమైన అంబేద్కర్ నూతన విగ్రహాన్ని ఆవిష్కరించే అవకాశం రావటం నా అదృష్టం అన్నారు. సాధారణంగా ఈ ప్రాంతంలో అంబేద్కర్ నిలువెత్తు విగ్రహాలు ఉంటాయని, సిట్టింగ్‌లో ఉన్న ఈ విగ్రహం ఎంతో అపురూపంగా ఉందని నాయకర్ అన్నారు. తెలుగుదేశం పార్టీ ఇన్చార్జి పొత్తూరి రామరాజు, వర్ధనపు ప్రసాద్, బందెల రవీంద్ర, యడ్లపల్లి మహేష్, హెన్రీ, పాలపర్తి పెద్దరాజు, డొల్ల జగన్,గాది రవి తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆలోచనా విదానం ప్రపంచానికే ఆదర్శం

### నేటి తరానికి ఆ మహనీయుని సేవలు స్ఫూర్తిదాయకం



**కైకలూరు, మేజర్‌న్యూస్:** బి.ఆర్ అంబేద్కర్ జయంతి సందర్భంగా కైకలూరు నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ బొడ్డు నోబుల్ ఆధ్వర్యంలో స్థానిక ప్రధాన సెంటర్లో ఎమ్మెల్యే కామినేని శ్రీనివాసతో కలిసి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలవేసి ఘన నివాళులు అర్పించారు. అనంతరం బొడ్డు నోబుల్ మాట్లాడుతూ నైతికభి వృద్దే నిజమైన దేశ అభివృద్ధి అని చాటిన మహా మేధావి బహుముఖ ప్రజ్ఞాశాలి భారతరత్న డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అని కొనియాడారు. దేశ మొదటి ప్రధాని నెహ్రూక్యాబినెట్‌లో న్యాయశాఖ మంత్రిగా, ఆర్థికవేత్తగా, ప్రొఫెసర్‌గా, రాజ్యాంగ నిర్మాతగా ఇలా ఎన్నోసేవలు అందించి, స్వాతంత్ర పోరాటంలో అపర మేధావిగా తనదైన మార్క్ చూపించి దళితుల హక్కుల కోసం పోరాడారు. ప్రజలకు రాజ్యాంగం పట్ల అవగాహనపై మన రాజ్యాంగని మనమే కాపాడుకునే శక్తివంతమైన చైతన్యం అందించే దిశగా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు షర్మిల ఆలోచనలను, ఆశయాలను దీనికి జోడించి, రాబోయేతరానికి సమాజ నిర్మాణంలో భాగం భాగస్వాములు కావాలని అన్ని వర్గాల అభివృద్ధిఫలాలు అందేవిధంగా కాంగ్రెస్ పార్టీ పనిచేస్తుందని అన్నారు.ఈకార్యక్రమంలో అభిమానులు పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ గొప్ప మానవతావాది : ఎంపీడీవో టి.సూర్యనారాయణ మూర్తి



**పెనుగొండ, మేజర్‌న్యూస్:**భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న, డాక్టర్ బి. ఆర్ అంబేద్కర్ గొప్ప మానవతావాది అని పెనుగొండ ఎంపీడీవో టి.సూర్యనారాయణ మూర్తి అన్నారు. అంబేద్కర్ 134 వ జయంతి సందర్భంగా సోమవారం పెనుగొండ మండల పరిషత్ కార్యాలయంలో అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు.సందర్భంగా మాట్లాడుతూ విద్య మాత్రమే మనిషిని అత్యున్నత శిఖరాలకు చేరుస్తుందనే దానికి డా.అంబేద్కర్ ఉదాహరణగా నిలుస్తారని అన్నారు.అంబేద్కర్ ఆర్థిక రంగ దార్శినికత నేటి భారతదేశ సుస్థిర ఆర్థిక వ్యవస్థకికారణ భూతమైందని వివరించారు.ఈ కార్యక్రమంలో మండల పరిషత్ సిబ్బందిపూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు

## బ్రహ్మోత్సవాల బ్రోచర్‌ను ఆవిష్కరించిన ఎమ్మెల్యే అంజిబాబు



**భీమవరం,మేజర్ న్యూస్ :** భీమవరం హౌసింగ్ బోర్డు కాలనీలోని శ్రీపద్మావతి వేంకటేశ్వర స్వామి మందిరంలో జరిగే 14వ వార్షిక కళ్యాణ బ్రహ్మోత్సవాల బ్రోచర్ ను రాష్ట్ర పబ్లిక్ అకౌంట్స్ కమిటీ చైర్మన్ ఎమ్మెల్యే పులపర్తి రామాంజనేయులు (అంజిబాబు) ఆవిష్కరించారు. 8 రోజులపాటు కళ్యాణ బ్రహ్మోత్సవాలను నిర్వహించడం అభినందనీయమని అన్నారు. మందిర అధ్యక్షులు కంతేటి వెంకటరాజు మాట్లాడుతూ ఈనెల 21 నుంచి 28వ తేదీ వరకు శ్రీవారి కళ్యాణ బ్రహ్మోత్సవాలు జరుగుతాయని, కళ్యాణం, రథోత్సవం, వైభవోత్సవం, ఊరేగింపు, ప్రతిరోజూ ప్రత్యేక పూజ కార్యక్రమాలను నిర్వహిస్తామని అన్నారు. కార్యక్రమంలో కుక్కల బాల, జీవిఐటీ అప్పారావు, చెనమల్ల చంద్రశేఖర్, బండి రమేష్ కుమార్, పత్తి హరివర్ధన్, యర్రంశెట్టి శివకృష్ణ, ముచ్చకర్ల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

## ఎంపీ కార్యాలయంలో ఘనంగా అంబేద్కర్ జయంతి వేడుకలు



**ఏలూరు,మేజర్ న్యూస్ :** శాంతినగర్‌లోని ఎంపీ పుట్టా మహేష్ కుమార్ క్యాంపు కార్యాలయంలో భారత రాజ్యాంగ నిర్మాత, భారతరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకలు సోమవారం ఘనంగా నిర్వహించారు. తెలుగుదేశం పార్టీ ఎస్సీ విభాగం, ప్రజా సంఘాలు, కూటమి నాయకులు, కార్యాలయం సిబ్బంది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎస్సీ కార్పొరేషన్ డైరెక్టర్ దాసరి ఆంజనేయులు మాట్లాడుతూ సమ సమాజ స్థాపనకై, దేశ ప్రజల కోసం బాబాసాహెబ్ అంబేద్కర్ చేసిన కృషిని వివరించారు.బహుముఖ ప్రజ్ఞాపాటవాలు కలిగిన డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ పలు సంస్కరణలకు బీజం వేసిన దార్శనికుడని కొనియాడారు.డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఆశయాలను ఆదర్శంగా తీసుకున్న ఎన్డీఏ ప్రభుత్వం బడుగు, బలహీన వర్గాల సంక్షేమానికి పెద్ద ఎత్తున పథకాలు అమలు చేస్తుందని ఆయన తెలిపారు. అంబేద్కర్ అడుగుజాడల్లో ముందుకు సాగుతున్న ఎంపీ పుట్టా మహేష్ కుమార్ పార్లమెంట్ నియోజకవర్గం అభివృద్ధి ధ్యేయంగా శక్తి వంచన లేకుండా కృషి చేస్తున్నారని ఆంజనేయులు స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో ఎస్సీ విభాగం నాయకులు,లంకపల్లి మాణిక్యాలరావు,ఎరికిపాటి విజయ్ కుమార్, నూతలపాటి నవీన్ రాజు,పల్లి విజయకుమార్,దయాల ప్రదీప్, పిడిగే రాకేష్, పిట్టా రాహుల్, లంకపల్లి బాలు, సిహెచ్ నాని, తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ జయంతి వేడుకల్లో ప్రభుత్వ విప్ నాయకర్





**– సుడిగాలి పర్యటన చేసి రాజ్యాంగ నిర్మాతకు నివాళులు**

**నరసాపురం, మేజర్‌న్యూస్ :** రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో సోమవారం రాష్ట్ర ప్రభుత్వ విప్ నియోజకవర్గంలోని పలు గ్రామాల్లో పాల్గొన్నారు. అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించారు. ముందుగాజనసేన పార్టీ కార్యాలయంలో 134వ జయంతి వేడుకలు నిర్వహించారు.

పట్టణంలోని మిషన్ హై స్కూల్ రోడ్, అంబేద్కర్ సెంటర్, చలవపేట, వై.ఎస్. కాలేజీ సమీపం, మొగల్తూరు గాంధీ బొమ్మ సెంటర్, పాతకాలవ ఇంజేటి వారి పాలెంలో అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళు లు అర్పించారు. నరసాపురం మండలంలోని నక్క వారి పాలెం, మల్లవరం, మల్లవరం లంక, సరిపల్లి ,చిట్టవరం, వేములదీవి ఈస్ట్ గ్రామాలలో నిర్వహించిన అంబేద్కర్ జయంతి వేడుకల్లో పాల్గొని, స్థానిక ప్రజలను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. అంబేద్కర్ చూపిన సమానత్వ మార్గం అందరికీ ఆదర్శం కావాలి. ఆయన కలల సామాజిక న్యాయ సమాజం నిర్మాణమే మన ధ్యేయంగా ఉండాలి" అని నాయకర్ అన్నారు.

ఈ కార్యక్రమాలలో తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పొత్తూరి రామరాజు, మాజీ శాసనసభ్యులు కొత్తపల్లి జానకిరామ్, వర్ధనపు ప్రసాదు, కోటిపల్లి వెంకటేశ్వరరావు, వలవల నాని, ఆకన చంద్రశేఖర్, కొల్లాటి గోపికృష్ణ, బందేల రవీంద్ర ,గుబ్బల మారాజు,మైల వసంతరావు, గంట కృష్ణ, నిప్పులేటి తారకరామారావు, వట్టిప్రోలు సతీష్ సోడాధసి శ్రీధర్, జోన్సీ, తోట అరుణ బొమ్మిడి కృష్ణమూర్తి సూర్యకుమారి పెమ్మాడి సుధాకర్, కుసుమ కిరణ్ వివిధ గ్రామాల సర్పంచులు జనసేన టిడిపి బిజెపి నాయకులు జనసైనికులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## సమసమాజ దార్శినికులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్





**ముదినేపల్లి,మేజర్‌న్యూస్ :** సమసమాజ దార్శినికులు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిరస్మరణీయులని ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్, నియోజకవర్గ టిడిపి కన్వీనర్ వీర మల్లు నరసింహారావు , నిమ్మగడ్డ బిక్షాలు,పలువురు వక్తలు పేర్కొన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత భారతరత్న డాక్టర్ బి.ఆర్అంబేద్కర్ 134జయంతిని ముదినేపల్లి మండలంలో వాడవాడలా ఘనంగా నిర్వహించారు. చినపాలపర్రు గ్రామం కోడూరు అడ్డరోడ్‌లోమోట్రు వరదరాజు ఏర్పాటు చేసిన అంబేద్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే డాక్టర్ కామినేని శ్రీనివాస్ ఆవిష్కరించి అనంతరం బండి కమలమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో అంబేద్కర్ కమ్యూనిటీ హాల్‌ను ప్రారంభించారు.

మోట్రు బాబురావు విజయ్ కుమార్ ఊసల గాలి బాబు పాల్గొన్నారు. ముదినేపల్లి సెంటర్లో అంబేద్కర్ యూత్ ర్యాలీ నిర్వహించారు. పలు గ్రామాల్లో అన్న సమారాధనలు జరిగాయి. కొత్తపల్లి వైవాక,పెయ్యేరు, పెదపాలపర్రు అన్ని గ్రామాల్లో అంబేద్కర్ జయంతిని ఘనంగా నిర్వహించారు.

## వాటర్ ప్లాంట్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే మద్దిపాటి



**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** మండలంలోని దొరసానిపాడు గ్రామంలో మాజీసర్పంచ్ మొగతడకల సత్యనారాయణ జ్ఞాపకార్థం ఆయన మనవడు ఓం ప్రకాష్ 1లక్ష 25వేలుతో వాటర్ ప్లాంట్‌ను ఏర్పాటు చేశారు. స్థానిక ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు సోమవారం ఉదయం వాటర్ ప్లాంట్‌ను రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. ఈ క్రమంలో గ్రామ టిడిపి అధ్యక్షులు మద్దిపాటి రత్నాజీ, పసుమర్తి సోమశేఖర్, జడ్పిటిసి చిగురుపల్లి శామ్యూలు, మొగతడకల శ్రీనివాసరావు,లక్ష్మీ రమణి, సంజీవ్ చౌదరి, కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## అంబేద్కర్ భారతీయుడిగా జన్మించడం అందరి అదృష్టం



**బుట్టాయిగూడెం,మేజర్‌న్యూస్:**రాజ్యాంగాన్ని పరిరక్షించ వలసిన బాధ్యత ప్రతి పౌరుడు పై ఉందని కేవీపీఎస్ జిల్లా కార్యదర్శి అందుగుల ఫ్రాన్సిస్, కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎస్‌కుటుంబరావు,ఎస్పై ఉమా మహేశ్వర రావులు అన్నారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు మండలంలో ఘనంగా నిర్వహించారు. అంబేద్కర్ కాలనీ వాసులు, రాజీవ్ నగర్ కాలనీవాసులు అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేశారు. స్థానిక అంబేద్కర్ కాలనీ నుండి బీసీ కాలనీ వరకు భారీ ర్యాలీ నిర్వహించారు. బస్టాండ్ వద్ద కేక్ కటింగ్ చేసి స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంబేద్కర్ భారతీయుడిగా జన్మించడం భారతీయులు చేసుకున్న అదృష్టమని తెలియజేశారు. అట్టడుగు స్థాయి నుంచి అత్యున్నత స్థాయి వరకు ఎదిగిన బాబా సాహెబ్ అంబేద్కర్ జీవితాన్నియువతఆదర్శంగా తీసుకొని జీవితంలో ఎదగాలని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కట్టా మధు(నాని ),చల్లపల్లి ప్రతాప్, గంజి మధు,గంజి నారాయణ,న్యాయవాది భాషా శ్యామ్, కొదం ఆనందరావు, పెదపట్ల ప్రసాద్, డిసిపి, గంధం బున్ని, శ్యామ్, నున్నా నాని, బేతాళ శేఖర్, నున్న రాజు, తలారి అశోక్, కిరణ్, గంజి అక్షయ్ తదితరులు పాల్గొన్నారు.

# గొప్ప సంఘసంస్కర్త భారతరత్న బిఆర్ అంబేద్కర్



**కైకలూరు,మేజర్‌న్యూస్:** డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ ఆశయాలను ప్రతి ఒక్కరు ముందుకు తీసుకుని వెళ్లాలని రాష్ట్ర అగ్నికుల క్షత్రియ కార్పొరేషన్ డైరెక్టర్ అంద్రాజుశ్రీనివాసరావు అన్నారు. కలిదిండి మండలం గురవాయి పాలెం పంచాయితీ మద్దవానిగూడెం మట్టగుంట గ్రామాలలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా అంబేద్కర్ విగ్రహా లకు పూలమాలవేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం శ్రీనివాస రావు మాట్లాడుతూ అంటరానితనం,కుల నిర్మూలన కొరకు ఎంతో కృషి చేసిన మహోన్నత వ్యక్తి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అని తెలిపారు. అలాగే రాజ్యాంగ పరిషత్ ముసాయిదా కమిటీకి చైర్మన్‌గా వ్యవహరించి ప్రపంచంలోని వివిధ దేశాల రాజ్యాంగాలను పరిశీలించి భారతదేశ రాజ్యాంగం తయారు చేశారని అన్నారు. మండల ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు బల్లా రాజు మాట్లాడుతూ భారతదేశాన్ని లౌకిక గణతంత్ర ప్రజాస్వామిక రాజ్యాంగంగా తీర్చిదిద్దిన డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ అనుసరించిన కార్యాచరణ మహోన్నతమైనదని తెలిపారు.

ఈ కార్యక్రమంలో సర్పంచ్ అంద్రాజు రత్నమణి, డిసి వైస్ చైర్మన్ నాగిడి వీరబ్రహ్మం, తిరుమని పాండురంగారావు, బొమ్మిడి మార్రాజు,చాబత్తుల భక్తినాదం, గరిక ముక్కలమ్మిరాజు సిరింగు జల్సా రాయుడు గ్రామ పెద్దలు గ్రామ సచివాలయ సిబ్బంది అంగన్వాడి ఆశ వర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

## అంబెద్కర్ ఆలోచన ప్రపంచానికే ఆదర్శం

**– టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డా.దాసరి శ్యామ్ చంద్ర శేషు**



**జంగారెడ్డిగూడెం,మేజర్‌న్యూస్:** అంబెద్కర్ జయంతి సందర్భంగా శ్రీనివాసపురంలో టిడిపి మండల అధ్యక్షుడు సాయి ల సత్యనారాయణ ఆధ్వర్యంలో మండల ఎస్సిసెల్ అధికార ప్రతినిధి తాళ్లూరి వెంకటేశ్వరరావు అధ్యక్షతన అంబెద్కర్ జయంతి వేడుకలు నిర్వహించారు. ఈకార్యక్రమనికి ముఖ్య అతిథిగా విచ్చేసిన టిడిపి రాష్ట్ర అధికార ప్రతినిధి డా.దాసరి శ్యామ్ చంద్ర శేషు ముందుగా నాయకులతో కలిసి అంబెద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అంబెద్కర్ జయంతి శు భాకాంక్షలు తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ అంబెద్కర్ ప్రపంచ మేధావి అని, ఆయన ఆలోచనలు యావత్తు ప్రపంచానికే ఆదర్శం అని కొనియాడారు. ఈదేశానికి రిజర్వ్ బ్యాంకు విధివిధానాలు రూపొందించినవారు అని పేదరిక నిర్మూలన, సమానత్వాన్ని సాధించడానికి ఆయన చేసిన కృషి అనిర్వచనియం అని అన్నారు. మండల అధ్యక్షుడు సాయిల సత్యనారాయణ మాట్లాడుతూ ఈదేశానికి పరిపాలన ఏవిధంగా ఉండాలో రాజ్యాంగం ద్వారా తెలియజేస్తూ గొప్ప గ్రంధాన్ని అందించారు అని అన్నారు. ఆయన ఆలోచనే ఈదేశానికి శం ఖ్యం అని తెలిపారు. ఈకార్యక్రమంలో జనసేన జిల్లా కార్యదర్శి గురుజు ఉమామహేశ్వరి, మండల రైతు అధ్యక్షులు ఎలికె ప్రసాద్, మండల బీసీసెల్ అధ్యక్షుడు బూసా సత్యనారాయణ, తడికల దావీదు, భాగ్యలక్ష్మి, రాగాని శ్రీను, కలపాల ప్రసాద్, తానిగడప గంగరాజు, దంసెల్లి ఆంజనేయులు, ఎంపిటిసి సాయిల రాంబాబు, తడికల మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్‌కు నివాళులర్పించిన ఇన్ చార్జి కలెక్టర్ ధాత్రిరెడ్డి



**ఏలూరు,మేజర్ న్యూస్ :** భారత రత్న డా. బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతి సందర్బంగా ఏలూరు పాత బస్టాండ్ వద్దగల అంబేద్కర్ కాంస్య విగ్రహానికి ఇన్ చార్జి కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి పూలమాల వేసి నివాళులు అర్పించారు. కార్యక్రమంలో దళిత నాయకులు దాసరి ఆంజనేయులు, మెండెం సంతోష కుమార్, మేతర అజేయ్ బాబు,జిల్లా రెవిన్యూ అధికారి వి.విశ్వేశ్వరరావు, సోషల్ వెల్ఫేర్ జెడి వి.జయప్రకాష్,ఆర్డిఓ అచ్యుత్ అంబరీష్,జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎన్.ఎస్. కృపావరం, తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఇన్ చార్జి కలెక్టర్ ధాత్రిరెడ్డి మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి పాటుబడటంతో పాటు అందరి సంక్షేమం కోసం తన జీవితాన్ని ధారపోసిన త్యాగధనుడు డా.బి.ఆర్. అంబేద్కర్ అని పేర్కొన్నారు. సమాజానికి సమానత్వాన్ని ప్రసాధించిన గొప్పవ్యక్తి అన్నారు.

## అంబేద్కర్ జీవితం అందరికీ ఆదర్శం



**పాలకొల్లు,మేజర్ న్యూస్:** ఛాంబర్స్ విద్యా సంస్థల ఆధ్వర్యంలో డాఎబి.ఆర్.అంబేద్కర్ 135 వ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు,ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపాల్ డా డి. వేంకటేశ్వరరావు మాట్లాడుతూ విద్యావేత్తగా, సామాజిక వేత్తగా, రాజ్యాంగ రచనా సంఘ అధ్యక్షుడిగా, స్వాతంత్ర్యానంతరం ఏర్ప డిన మొదటి న్యాయశాఖా మంత్రిగా, అనేక రంగాలలో కృషి చేసిన అంబేద్కర్ సేవలు దేశానికి అత్యంత గౌరవప్రతిష్ఠలను సంతరించేలా చేశాయని,వారి జీవితం జాతి, కుల,మతాలకు అతీత ంగా అందరికి ఆదర్శమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ చిత్రపటాన్ని పూల మాలలతో సత్కరించి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఛాంబర్స్ జూనియర్, డిగ్రీ కళాశాలల అధ్యాపక మరియు అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

# అగ్ని మాపక సిబ్బంది సేవలు ఆదర్శనీయం





**భీమడోలు,మేజర్‌న్యూస్ :** పకృతి వైపరీత్యాలు, అనుకోని విపత్తులు ఎదురైన సమయంలో ప్రాణాలకు తెగించి ఆస్తులు, ప్రాణాలు కాపాడేందుకు ముందుకు వచ్చేది అగ్ని మాపక శాఖ సిబ్బంది అని, ఈ మేరకు వారు ఇతరులకు ఆదర్శప్రాయాలని భీమడోలు మానస ఇంగ్లీష్ మీడియం ఉన్నత పాఠశాల కరస్పాండెంట్ యలమర్తి రవీంద్ర కుమార్ అన్నారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర విపత్తు స్పందన మరియు అగ్నిమాపక సేవల శాఖ, భీమడోలు విభాగానికి చెందిన ఆఫీసర్ నాగరాజు ఆధ్వర్యంలో అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తున్నారు. ఈనెల 20వ తేదీ వరకు కొనసాగే కార్యక్రమాలు సోమవారం ప్రారంభమయ్యాయి. కార్యక్రమాలను మానస ఇంగ్లీష్ మీడియం మానస పాఠశాల కరస్పాండెంట్ ప్రారంభించారు. వారోత్సవాల కరపత్రాలను విడుదల చేశారు. విధి నిర్వహణలో అగ్ని మాపక సిబ్బంది వినియోగించే పరికరాలు వాటి పనితీరు గురించి ముఖ్యఅతిథికి అగ్నిమాపక కేంద్రం సహాయ అధికారులు ఇమ్మానుయేల్, నాగబాబు వివరించారు. అనంతరం అగ్నిమాపక కేంద్రం శకటంతో విద్యార్థులు,అగ్నిమాపక కేంద్రం సిబ్బంది భీమడోలు పురవీధులలో నిర్వహించిన ర్యాలీని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక కేంద్రం అధికారి మాట్లాడుతూ, వారోత్సవాల సందర్భంగా నిర్వహించే రోజువారీ కార్యక్రమాల గురించి వివరించారు. గత సంవత్సర కాలంలో కేంద్రం పరిధిలో 50 విజ్ఞప్తులు రాగా, సిబ్బంది సకాలంలో స్పందించడం వల్ల రూ.1.05 కోట్ల రూపాయల విలువ గల ఆస్తులను కాపాడమన్నారు. ఈ సంఘటనలలో సుమారు రూ. 34 లక్షల విలువ గల ఆస్తి నష్టం జరిగిందన్నారు. కేంద్రం పరిధిలో గల ఏలూరు కాలువ, పోలవరం కాలువ ,ఇతర జలవనరులలో సుమారు 6 మంది నీట మునగగా నలుగురిని కాపాడామన్నారు.

## ఘనముగా అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు



**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** మండల ంలోని వాడవాడలా భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి వేడుకలను పురస్కరించుకుని ఎంతో అట్టహాసముగా కుర్ర కారు డిజె సౌండ్ సిస్టంతో భారీ బైక్ ర్యాలీలతో సోమవారం ఉదయం ఘనంగా నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దిపాటి వెంకటరాజు పాల్గొని అంబేద్కర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళు లర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగాన్ని నిర్మించి భారత పౌరులందరికీ స్వేచ్ఛ మానవత్వం కల్పించిన గొప్ప మహోన్నత వ్యక్తి అని కొనియాడారు. ఈ క్రమంలో మండల కూటమి నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిత్యాన్నదానానికి రూ.1లక్ష విరాళం



**ద్వారకాతిరుమల,మేజర్‌న్యూస్:** పవిత్ర పుణ్యక్షేత్రమైన చిన్న వెంకన్న ఆలయ నిత్యాన్నదానానికి సోమవారం ఉదయం విజయవాడ భవానిపురం గ్రామానికి చెందిన ఇమ్మడిశెట్టి పూర్ణచంద్రరావు కుటుంబ సభ్యులు రూ 1,1,116లు విరాళాన్ని ఆలయ ఆఫీసు వద్ద సిబ్బందికి అందజేశారు. దాతకు ఆలయ సూపరింటెండెంట్ హైగ్రీవాచార్యులు స్వామివారి ప్రత్యేకదర్శన ఏర్పాట్లుచేసి బాండు పత్రాలను ప్రసాదాలను అందజేసి అభినందనలు తెలిపారు.

## సోమరాజు చెరువులో అంబేద్కర్ 134 జయంతి వేడుకలు



**పెనుగొండ, మేజర్ న్యూస్:** పెనుగొండ మండలం సోమరాజు చెరువు గ్రామ పంచాయితీలో అంబేద్కర్ జయంతి వేడు కలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దంపనబోయిన రూపాతి హరిబాబు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రూపవతి హరిబాబు మాట్లాడుతూప్రజలలో కులం, జాతి లేదా రంగుల ఆధారంగా విభేదాలను మరచిపోయి సామాజిక సోదరభావానికి అత్యున్నతస్థానం ఇచ్చినప్పుడే జాతీయవాదం సమర్థించబడుతుంది అని అలాగే పురుషుడికి విద్య నేర్పిస్తే, మీరు ఒక వ్యక్తికి విద్య నేర్పుతారు.

ఒక స్త్రీకి విద్య నేర్పితే, మీరు ఒక కుటుంబానికి విద్య నేర్పుతారు అని అంబేద్కర్ అన్నారని తెలిపారు.ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్స్ దంపన బోయిన మోహన్ కృష్ణ, పాల గీతాంజలి, నాయకులు దంపనబోయిన త్రిమూర్తులు, వెంకటేశ్వరరావు ,సుదర్శన్ రావు , తంగెళ్ల నాగరాజు, పెద్దలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# దళితుల ఆశా జ్యోతి డా.బి.ఆర్.అంబేడ్కర్





యలమంచిలి మేజర్ న్యూస్:యావత్ భారత దళితుల ఆశా జ్యోతి డా.బిఆర్ అంబేద్కర్ అని చించినాడ మాజీ సర్పంచ్,సీనియర్ సి.పి.ఎం నాయకులు కేతా సూర్య రావు అన్నారు. భారత రాజ్యాంగ నిర్మాత డా.బిఆర్ అంబేద్కర్ 134వ జయంతి ఉత్సవాలను యలమంచిలి మండలంలో వాడవాడలా ఘనంగా నిర్వహించారు. చించినాడ పెద హరిజన పేటలో అమర వీరుల జెండా స్థూపం వద్ద నిర్మించిన అంబేద్కర్ విగ్రహానికి పలువురు నాయకులు పూల మాలలు వేసి ఘనంగా నివాళు లు అర్పించారు.ఈ సంధర్భంగా సూర్యా రావు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం భారతరత్న అంబేద్కర్ రచించిన రాజ్యాంగాన్ని చాలాఅవహేళనచేస్తోంద న్నారు. ప్రజాస్వామ్యాన్నికాపాడుకునేందుకు, రాజ్యగాన్ని రక్షించుకునేం దుకువిజ్ఞులైన ప్రజలంతా ముందుకురావాలని ఆయన కోరారు యలమంచిలిసిపిఎం మండల కార్యదర్శి కా నేటి బాల రాజు మాట్లాడుతూ భారత దేశం లౌకిక రాజ్యం అని భిన్నత్వంలో ఏకత్వం కలిగిన దేశం అన్నారు. బీజేపీదాని అనుబంధ సంస్థలైన భజరంగ్ దళ్ ,ఆర్. ఎస్ .ఎస్ లాంటివారు మత సామరస్యాన్ని పాటించకుండా మత విద్వేషాలను రెచ్చ గొట్టి ప్రజల మధ్య అల్లర్లు సృష్టిస్తున్నారన్నారు.నేడు గల్లి నుంచి డిల్లివరకు బడుగు బలహీన వర్గాల ప్రజలువివిధ ఉన్నత పదవులు చేస్తున్నారంటే దానికి కారణం అంబేద్కర్ పెట్టిన బి.క్షేనన్నారు.ప్రపంచ మేధావుల్లో ఒకరిగా చెప్పబడుతున్న అంబేద్కర్ అందరి వాడన్నారు.కేవలం దళితులకే ఆయన ముద్దు బిడ్డ కాదనియావత్ భారత దేశ ప్రజలందరికి ఆయన ముద్దు బిడ్డ అన్నారు. టీడీపీ నాయకులు మాజీ ఉపసర్పంచ్ రుద్ర రాజు సత్యనారాయణ (వైజాగ్ రాజు),అంబేద్కర్ సేవలను కొనియాడారు.

ఈ కార్యక్రమంలో దేవ సుధాకర్, గొల్ల ఏడుకొండల శ్రీనివాస్, టి. స్టాలిన్ఎం.ఇజ్రాయెల్, ఎం.అహరోను, బి.పద్మ రాజ్ యు.టీ.ఎఫ్ నాయకులు సరిపల్లి జయప్రభ, నాయకులు జిల్లెళ్ల ప్రశాంతి,మురాల ఝాన్సి, గుమ్మాపు ప్రభాకర్,కోరం వెంకటేశ్వరరావు,భగత్ సింగ్ యూత్ తెన్నేటి జయరాజు, ఆకుమర్తి జోసెఫ్ రాజు,,దిగుమర్తి సాల్మన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## 20 వరకు అగ్నిమాపక వారోత్సవాలు



**ఏలూరు,మేజర్ న్యూస్ :** ఈనెల 14వ తేదీ నుండి 20వ తేదీ వరకు అగ్నిమాపక వారోత్సవాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా అగ్నిమాపక అధికారి సి.హెచ్. రత్నబాబు తెలిపారు. సోమవారం ఏలూరు అగ్నిమాపక కేంద్రంలో నిర్వహించిన అగ్నిమాపక వారోత్సవాల కార్యక్రమంలో స్మారక దినం సందర్భంగా అమర వీరుల స్తూపం వద్ద ఆయన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా అగ్నిమాపక వారోత్సవాలకు సంబంధించి, అగ్నిమాపక నిరోధక చర్యలపై ముద్రించిన కరపత్రాలు, వాల్ పోస్టర్లు ఆయన విడుదల చేశారు. కార్యక్రమంలో ఏలూరు కేంద్ర అగ్నిమాపక అధికారి వి.రామకృష్ణ, ఏలూరు అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు. అనంతరం అగ్నిమాపక కేంద్రంలో ప్రదర్శించిన స్టాల్స్ ను సందర్శించి వాటి ఉపయోగాలను వివరించారు.

## భారతదేశానికి ఎనలేని సేవలందించిన అంబేద్కర్



**ఏలూరు,మేజర్ న్యూస్ :** డా. బి.ఆర్.అంబేద్కర్‌కి ఘన నివాళు లర్పించిన ఉమ్మడి పశ్చిమ గోదావరి జిల్లా పరిషత్ చైర్ పర్సన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్.భారత రాజ్యాంగ నిర్మాత డా"బాబా సాహెబ్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా జిల్లా పరిషత్ కార్యాలయంలో డాబి.ఆర్.అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ మాట్లాడుతూ భారత రాజ్యాంగ శిల్పిగా ,ప్రజాస్వామ్య పరిరక్షకునిగా, సంఘసంస్కర్తగా ,న్యాయ శాస్త్రవేత్తగా కీర్తి గాంచిన మహామేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ భారతదేశానికి ఎనలేని సేవలందించారని అన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పీటీసి సభ్యులు మండల సరస్వతి కొండల రావు, కార్పొరేటర్ కలవకొల్లు సాంబ, జిల్లా పరిషత్ సిబ్బంది పాల్గొన్నారు.

## అంబేద్కర్ విగ్రహావిష్కరణ చేసిన ఎమ్మెల్యే బడేటి చంటి



**ఏలూరు,మేజర్ న్యూస్ :** స్థానిక 27వ డివిజన్ చొదిమెళ్ళలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్అంబేద్కర్ 135వ జయంతి సందర్భంగా నూతన విగ్రహావిష్కరణ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరై విగ్రహాన్ని ఆవిష్కరించిన శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య(చంటి),ఏపీఎస్ ఆర్టీసీ జూన్2 చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు,డివిజన్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## రాట్నాలమ్మ అమ్మవారికి పుష్ప యాగోత్సవం, లక్ష కుంకుమార్చన





**పెదవేగి,మేజర్‌న్యూస్ :** పెదవేగి మండలం రాట్నాలకుంట గ్రామంలో వెలసిన శ్రీ రాట్నాలమ్మ తల్లి అమ్మవారి ఉత్సవాలు ఎంతో కనుల పండుగగా వేడుకగా జరుగుతున్నాయి.ఈ ఉత్సవాల్లో భాగంగా ఆదివారం రాత్రి ఆలయంలో పుష్ప యాగొత్సవం నిర్వహించడంతో పాటు పలు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.మూడవ రోజు సోమవారం శ్రీ రాట్నాలమ్మ అమ్మ వారికి సామూహిక లక్ష కుంకుమార్చన,లలితా త్రిపుర సుందరీ హెూమం నిర్వహించారు.ఈ కార్యక్రమాలలో ఉత్సవ కమిటీ చైర్మన్ మన్నే శ్రీనివాస రావు,ఆలయ కమిటీ సభ్యులు,మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# స్వర్ణాంధ్ర ఇ.సి.ఇ.అధ్యాపకునికి డాక్టరేట్



నరసాపురం రూరల్,మేజర్న్యూస్ :మండలంలోని సీతారామపురం లోగల స్వర్ణాంధ్ర కాలేజ్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజీ (అటానమస్) కళాశా లలో ఇ.సి.ఇ. విభాగములో అసోసియేట్ ప్రొఫెసర్గా పనిచేయుచున్న శేఖర్ దిద్దే డాక్టరేట్ సాధించినట్లు ప్రిన్సిపాల్ డా.ఎస్.సురేష్ కుమార్ తెలిపారు. "కోనేరు లక్ష్మయ్య ఎడ్యుకేషన్ ఫౌండేషన్ యూనివర్సిటీ నుండి వైస్ ఛాన్సలర్ డా.పార్ధసారధి వర్మ చేతులమీదుగా శేఖర్ దిద్దే పి.హెచ్.డి. పట్టా అందుకున్నారు. డాక్టర్ సంపద్ కుమార్ పాండా ప్రొఫెసర్ ఆర్.ఎస్. ధూభే పర్యవేక్షణలో "డవలప్ మెంట్ ఆఫ్ హై-ఫ్రీక్వెన్సీ మైక్రో స్ట్రిప్ పేట్చ్ ఏంటీనాస్ ఫర్ యస్ ఎక్స్ బేడ్ అప్లికేషన్స్ యూసింగ్ ఎఫిసిఎంట్ సిరామిక్ సబ్ స్ట్రేట్స్" అనే అంశం పై చేసిన పరిశోధనలో శేఖర్ ఆరు సైన్స్ సైటేషన్ ఇండెక్స్ పత్రాలు మూడు స్కోపస్ బేస్డ్ పత్రాలు ఒక ఇండియన్ పేటెంట్ ప్రచురించారు.

ఈ సందర్భముగా సోమవారం కళాశాలలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో విద్యా సంస్థల ఛైర్మన్ కొండవీటి సత్యనారాయణ,ట్రెజరర్ కొండవీటి వెంకటేశ్వరస్వామి, డైరెక్టర్ అడ్డాల శ్రీహరి, ప్రిన్సిపాల్ డా.ఎస్.సురేష్ కుమార్, వైస్ ప్రిన్సిపాల్ డా.ఎ.గోపీచంద్, వివిధ విభాగాధిపతులు అధ్యాపక అధ్యాపకేతర సిబ్బంది విద్యార్ధులతో పాటు కె.ఎల్.యూనివర్సిటీ రిజిస్ట్రార్ డా.కె.సుబ్బారావు తదితరులు డాక్టరేట్ పొందిన డా.శేఖర్ దిద్దేను అభినందించారు.

## ప్రపంచ మేధావి డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్



**టి.నరసాపురం,మేజర్న్యూస్ :** భారత దేశానికి రాజ్యాంగాన్ని అందించిన ప్రపంచ మేధావి డా. బి.ఆర్ అంబేద్కర్ అని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ ఎంపీపీ శీలం వెంకటేశ్వర రావు అన్నారు. ఈ సందర్భంగా శీలం వెంకటేశ్వర రావు మాట్లాడుతూ నేటి యువత అంబేద్కర్ ఆశయాలకు అణుగుణంగా విద్యను పెంపొందించుకొని ఉన్నత స్థానాలలో ఉండాలని కోరారు. మానవ హక్కులను అందించిన అంబేద్కర్ జయంతి వేడుకలను వీరభద్రవరం, వెలగపాడు గ్రామాల్లో జరుపుకోవడం మన అదృష్టమని కొనియాడారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ సర్పంచ్ నైనారపు జలపాలు, శీలం సాయి వినయ్,తదితరులు పాల్గొన్నారు.

## రాజ్యాంగాన్ని పరిరక్షించవలసిన బాధ్యత ప్రతి పౌరుడి పై ఉంది



**ఏలూరు,మేజర్ న్యూస్ :** జిల్లా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అధ్యక్షులు రాజనాల రామ్మోహన్ రావు ఆధ్వర్యంలో భారతరత్న బాబాసాహెబ్ అంబేత్కర్ 135వ జయంతి కార్యకమంలో చిత్ర పటాన్ని పూల మాలలతో అలంకరించి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు రాజ్యాంగాన్ని పరిరక్షించవలసిన బాధ్యత ప్రతి పౌరుడి పైన ఉందని అన్నారు. అమిత్ షా లాంటి వ్యక్తి పార్లమెంట్ సాక్షి గా అంబేద్కర్ను అవమానిచ్చినప్పుడు కాంగ్రెస్ దేశావ్యాప్త ఆందోళనలు చేసి నిరసన వ్యక్త పరిచ్చిందని, ఈ దేశంలో అంబేత్కర్ ఆశయాలని నిలబెట్టేది, ఆచరణ సాధ్యం చేసేది ఒక్క కాంగ్రెస్ పార్టీ మాత్రమేనని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ప్రతాప సుబ్రహ్మణ్య శర్మ,తాళ్లూరి చక్రవర్తి,వెంకట గుడపానేటి రమణ,చక్క గుప్త, గౌడు రంగబాబు నాగేశ్వరరావు, సేవాదళ్ సుబ్బారావు, కెఎస్ఎన్ మూర్తి, ఎస్ఎం భాషా, సాదే బాబు ప్రసాద్, పేడారి విశ్వనాద్,నజీర్, తిలక్ పాల్గొన్నారు.

## డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134 జయంతి వేడుకలు



**పెనుగొండ,మేజర్ న్యూస్:** పెనుగొండ మండలం సోమరాజు చెరువు గ్రామ పంచాయితీలో అంబేద్కర్ జయంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ దంపనబోయిన రూపాతి హరిబాబు డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ రూపవతి హరిబాబు మాట్లాడుతూప్రజలలో కులం, జాతి లేదా రంగుల ఆధారంగా విభేదాలను మరచిపోయి సామాజిక సోదరభావానికి అత్యున్నతస్థానంఇచ్చినప్పుడే జాతీయ వాదం సమర్థించబడుతుంది అని అలాగే పురుషుడికి విద్య నేర్పిస్తే, మీరు ఒక వ్యక్తికి విద్య నేర్పుతారు. ఒక స్త్రీకి విద్య నేర్పితే, మీరు ఒక కుటుంబానికి విద్య నేర్పుతారు అని అంబేద్కర్ అన్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డ్ మెంబర్స్ దంపనబోయిన మోహన్ కృష్ణ, పాల గీతాంజలి, నాయకులు దంపనబోయిన త్రిమూర్తులు, వెంకటేశ్వం రావు ,సుదర్శన్ రావు , తంగెళ్ల నాగరాజు, పెద్దలు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అంబేద్కర్ ఆశయాలు సాధిస్తాం: సిపిఎం



**పెనుగొండ, మేజర్న్యూస్:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా పెనుగొండ మారెమ్మ గూడెంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహానికి పూలదండ వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా సిపిఎం మండల కార్యదర్శి షేక్ పాదుష మాట్లాడుతూ రాజ్యాంగ నిర్మాత అంబేద్కర్ విగ్రహానికి అన్ని రాజకీయ పార్టీలు దండలు వేస్తున్నాయని ఆచరణలో ఆయన రాజ్యాంగాన్ని కాపాడడంలో నిర్లక్ష్యం వహిస్తున్నారన్నారు. కేంద్ర బిజెపి ప్రభుత్వం రాజ్యాంగానికి తూట్లు పొడిచే విధంగా చట్టాలు సవరిస్తున్నారని విమర్శించారు. రాష్ట్రాల హక్కులను హరించే విధంగా విద్య, వైద్య చట్టాలనుసవరిస్తున్నారన్నారు. ఒకే దేశం ఒకే పన్ను పేరుతో జిఎస్టిని అమలు చేసి రాష్ట్రాలకు రావలసిన పనుల వాటాను ఇవ్వటంలో కేంద్రం వివక్ష చూపిస్తోందని విమర్శించారు. ముస్లింలను దేశ వ్యాప్తంగా అణిచివేతకు గురి చేస్తున్నారని, రాజ్యాంగపరంగా ముస్లింలకు ఉన్న వక్ఫ్ హక్కులను స్వాధీనం చేసుకుంటున్నారని, అంబేద్కర్ రచించిన లౌకిక రాజ్యాంగాన్ని, ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసే విధంగా ఒకే దేశం ఒకే ఎన్నిక తీసుకురావాలనే బిజెపి హిందుత్వ విధానాలను ప్రజలందరూ అడ్డుకో వాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గుర్రాల సత్యనారాయణ,మల్లుల లక్ష్మీనారాయణ, మాదాసు నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రభుత్వాలు కృషి చేయాలి



**ఇరగవరం మేజర్న్యూస్ :** అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రభుత్వాలు కృషి చేయాలని కత్తవపాడు, పొదలాడ మాజీ యమ్. పి.టీ.సి.,రాజకీయ విశ్లేషకులు దాయం ప్రభాకర్ (చిన్ని) కోరారు. సోమవారం మండలంలోని కత్తవపాడులో నవజ్యోతి యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన డాక్టర్. బి. ఆర్ అంబేద్కర్ జయంతి వేడుకల్లో ఆయన ముఖ్య అతిధిగా పాల్గొని మాట్లాడారు. అంబేద్కర్ రాసిన రాజ్యాంగం ఒక బడుగు బల హీన వర్గ ప్రజలకే కాకుండా సమాజంలోని అన్ని వర్గాల ప్రజలకు ఫలాలు అందేలా రాజ్యాంగం రచించారని తెలిపారు. అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో వైసీపీ నాయకులు జవ్వాది సుబ్బారావు, కూటమి గంట శ్రీనివాసరావు,గంటా శ్రీను( కేబుల్ శ్రీను), గంటా సత్యనారా%ఖ%యణ,మురాల కొండయ్య, నవ జ్యోతి యువజన సంఘం నాయకులు దాయం వెంకన్న (ఏసేబు),సాక సురేష్, దాయం విజయ్ కుమాం (పండు), పీతల రామకృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## భవానీకి అంబేద్కర్ ప్రతిభ పురస్కార అవార్డు




**కైకలూరు,మేజర్న్యూస్:** విద్యార్థుల బంగారు భవిష్యత్తును తీర్చిదిద్దే బాధ్యత ఉపాధ్యాయ వృత్తిలో నిరంతరం కొనసాగుతూ ఎనలేని కృషి చేసిన విద్యావేత్తలకు అంబేద్కర్ జాతీయ ప్రతిభ పురస్కారాలను అందజేశారు. సదరన్ ప్రైవేట్ లెక్చరర్స్ టీచర్స్ ఆర్గనైజేషన్ వారి ఆధ్వర్యంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ప్రతిభ పురస్కారాన్ని మండవల్లి చిన్న అగ్రహారం గ్రామానికి చెందిన కిలాడి శ్రీనివాస్ రావు, జ్యోతికల కుమార్తె భవాని శ్రీ చైతన్య స్కూల్లో హిందూ టీచర్ గా పనిచేస్తూ అంబేద్కర్ నేషనల్ ప్రతిభ పుష్కార అవార్డు అందుకున్నారు. గుంటూరు ఆంధ్ర క్రైస్తవ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రి డొక్కా మాణిక్య వరప్రసాద్, మాజీ ఎమ్మెల్సీ లక్ష్మణరావు, ఎమ్మెల్యే శ్రావణ కుమార్, మరియు అసోసియేషన్ బృందం చేతుల మీదుగా ఈ అవార్డును అందుకున్నారు. ఈ అవార్డు అందుకోవటం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు బోధనేతర సిబ్బంది శ్రేయోభిలాషులు మరియు కుటుంబ సభ్యులు బంధుమిత్ర రాజకీయ నాయకులు అభినందనలు తెలియజేశారు.

## అంబేద్కర్ సేవలు మరువరానివి

### తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రటరీ గొర్రెల శ్రీధర్





**తాడేపల్లిగూడెం,మేజర్న్యూస్:** డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా పలు ప్రాంతాల్లో తెలుగుదేశం రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి గొర్రెల శ్రీధర్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ క్రమంలో శ్రీధర్ మాట్లాడుతూ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యొక్క ఆశయాలను, వారు ఈ దేశానికి చేసినటువంటి సేవను, కృషిని అందరికీ తెలియజేస్తూ ప్రతి ఒక్కరు కూడా ఆయన్ని ఆదర్శంగా తీసుకోవాలని హితో బలికారు. ఒక క్రమశిక్షణ పద్ధతిలో సక్రమంగా ఉన్నత విద్యను అభ్యసించి ముందుకు సాగాలని ప్రస్తుత యువతకు ఆయన సూచించిన మార్గం ఆదర్శమని కొనియాడారు. డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యొక్క జయంతి వేడుకలను ఇంత ఘనంగా నిర్వహించినటువంటి ఆయా యూత్ సభ్యులందరినీ అభినందించారు.

# ఘనంగా 134వ అంబేద్కర్ జయంతి వేడుకలు



**మండవల్లి,మేజర్ న్యూస్:** మండల కేంద్రమైన మండవల్లి మెయిన్ సెంటర్ లో నిర్వహించిన 134 వ అంబేద్కర్ జయంతిలో శాసన వర్గ సభ్యులు డా.కామినేని శ్రీనివాసరావు పాల్గొని బాబా సాహెబ్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. దేశంలో ప్రజాస్వామ్యం పరిమడిల్లేందుకు ఆద్యం పోసింది డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని షెడ్యూల్డ్ కులాల(ఎస్సీ)వారికి ప్రత్యేక నియోజకవర్గాలు కేటా యించాలని బ్రిటిష్ పాలనలో రౌండ్ టేబుల్ సమావేశాల్లో అంబేద్కర్ గట్టిగా డిమాండ్ చేశారని. దానికి బదులుగా రిజర్వేషన్ నియోజకవర్గం వర్గాలు ఏర్పాటు జరిగిందని,ఎస్సీలకు రాజకీయ ప్రాధాన్యం కల్పించాలంటే ఎస్సీలకు ప్రత్యేక నియోజకవర్గాలు అవసరమని చాగంటి సంజీవరావు (ఐఆర్ఎస్) అన్నారు మండల కేంద్రమైన మండవల్లి సెంటర్లో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు ఎల్.ఎస్.భాస్కరరావు అధ్యక్షతన నిర్వహించిన సభలో మాల మహాసేన జాతీయ అధ్యక్షులు అలాగా రవికుమార్,ఎస్సీ,ఎస్టీజాతీయ ప్రధాన కార్యదర్శి రిటైర్డ్ ఎస్పై పాకా ప్రభాకరరావు,మాల మహాసేన జాతీయ ప్రధాన కార్యదర్శి పల్లెం ఏడుకొండలు,అభ్యుదయ సేవా సమితి కె.ప్రభా,మాల మహానాడు స్టేట్ ప్రెసి డెంట్ శైలజ, గ్రామ సర్పంచ్ మెండ ఝాన్సీ,అసోసి యేషన్ కార్యవర్గ సభ్యులు పాగోలు అభిష, కొండపల్లి రవి వరప్రసాద్,గోరింక గాంధీ,మెండ రాజేష్ బాబు,మెండ సురేష్ బాబు తదితర కార్యవర్గ సభ్యులు పాల్గొని మాట్లాడారు. కైకలూరు ఎమ్మెల్సీ జయమంగళ వెంకటరమణ మాట్లాడుతూ అంబేద్కర్నీ భగవంతునిగా, దేవునిగా అభివర్ణిస్తూ కొనియాడారు. అసోసియేషన్ అధ్యక్షులు కోరపాటి శాంతరాజు వందన సమర్పణ చేసినారు. యూత్ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ర్యాలీ నిర్వహించారు.

# తిరుపతి గోశాలపై వస్తున్న ఆరోపణల నిగ్గు తేల్చాలి

**– మాజీ ఉపముఖ్యమంత్రి మంత్రి కొట్టు సత్యనారాయణ డిమాండ్**



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్ :** మాజీ టీటీడీ చైర్మన్ భూమన కరుణాకర రెడ్డి లేవనెత్తిన గోశాల అంశంపై మాజీ ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు. తాడేపల్లిగూడెం వైయస్సార్ పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయ సమావేశంలో మాజీ ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ గోశాల అంశంపై వైయస్సార్సీపీ పార్టీ లేవనెత్తిన అంశాన్ని పక్కదోవ పట్టించే విధంగా ఈవో శ్యామలరావు టిడిపి కార్యకర్తల వ్యవహరిస్తున్నాడు అనే అనుమానాలు కలుగుతున్నాయని అన్నారు. శ్రీవారి ఆలయ ప్రతిష్ట దెబ్బతీసే విధంగా చేస్తున్న పనులు గాని గోశాలలో ఆవులు చనిపోతే మభ్యపెట్టే కార్యక్రమం ఈవో చేస్తున్నట్లుగా కనబడుతుందని కొట్టు సత్యనారాయణ ఆరోపించారు. ఈవో శ్యామలరావు సైతం43 గోవులు చనిపోయినట్లు అంగీకరించి నప్పటికిని కూటమి నాయకులు ఈ అంశాన్ని చిన్నదిగాను పక్కదోవ పట్టించే విధంగా వ్యవహరిస్తున్నారని ఆరోపించారు. గోశాలలో గోవుల మరణం పై కరుణాకర్ రెడ్డి తెలియజేసిన ఫోటోలు ఫేక్ అంటూ కూటమి నాయకులు ప్రచారం చేయడం దుర్మార్గమైన చర్య అని అన్నారు. స్వామివారికి తొలిసారిగా చేసే నవనీత సేవ కోసం ఆనాడు వైఎస్ఆర్సిపి ప్రభుత్వం 2వేల గోవులతో గోశాలను ఏర్పాటు చేసింది.

అటువంటి గోశాలలో తప్పులు జరగకుండా దేవాలయ ప్రతిష్ట దెబ్బతినకుండా చూడవలసిన బాధ్యత ప్రభుత్వంపై ఉందని చంద్రబాబు చెప్పినట్లుగా పవన్ కళ్యాణ్ మాట్లాడడం సమంజసం కాదని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో ముప్పడి సంపత్ పలువురు ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## ఆధునిక భారత సమాజ నిర్మాణానికి పునాదులు వేసిన అంబేద్కర్



**పెనుగొండ,మేజర్న్యూస్:** భారత రాజ్యాంగ నిర్మాతగా, స్వతంత్ర భారత తొలి న్యాయశాఖ మంత్రిగా ,ఆధునిక భారత సమాజ నిర్మాణానికి పునాదులు వేసినది అంబేద్కర్ అని పెనుగొండ సర్పంచ్ నక్క శ్యామల సోనీ శాస్త్రి అన్నారు.స్థానిక వెంద్ర వారి వీధి పంచాయతీ వద్దగల వద్ద గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళు లర్పించారు. ఈ కార్యక్రమం ముఖ్యఅతిథిగా ఆచంట శాసనసభ్యులు పితాని సత్యనారాయణ తనయుడు పితాని వెంకట్ పాల్గొన్నారు.ఈసందర్భంగా పితాని వెంకట్ మాట్లాడుతూ ఆమహానుభావుని దేశసేవను స్మరించు కుందాం.దళితాభ్యుదయానికి అందరం పునరం కితమవుదాం అనిఅన్నారు.తదనంతరం సర్పంచ్ శ్యామల సోనీ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల కోసం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ ఎన్నో కష్టాలు అవమానాలు భరించి ఈ రాజ్యాంగాన్ని దేశానికి అందించారని ఆయన జయంతి జరుపుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. అనంతరం పీతాని వెంకట్ మహిళలకు కుట్టుమిషన్ ట్రయినింగ్ ప్రోగ్రామ్ సెంటర్ను ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో పెనుగొండ కూటమి నాయకులు ,అభిమా నులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్‌కు ఘన నివాళులు



**ఏలూరు,మేజర్ న్యూస్ :** భారతరత్న బాబాసాహెబ్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఏలూరులో ఘనంగా నిర్వహించిన అంబేద్కర్ జయంతి కార్యక్రమాలు ప్రభుత్వ జూనియర్ కళాశాల ఆవరణలో గల అంబేద్కర్ విగ్రహానికి,పాత బస్ స్టాండ్ దగ్గర గల అంబేద్కర్ విగ్రహానికి, వెన్నివల్లివారి పేటలోని అంబేద్కర్ విగ్రహానికి, వంగాయి గూడెంలో గల అంబేద్కర్ విగ్రహానికి , గొల్లాయి గూడెంలో గల అంబేద్కర్ విగ్రహానికి,ఒన్ టౌన్లోని కుండీసెంటర్లో అంబేద్కర్ చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పిం చారు. అనంతరం సాంఘిక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జిల్లా జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన జరిగిన అంబేద్కర్ జయంతి కార్యక్రమంలో పాల్గొని ప్రసంగించి జాయింట్ కలెక్టర్కి అంబేద్కర్కి సన్మానం జరిగిన మున్సిపల్ పాత కార్యాలయాన్ని హెరిటేజ్ బిల్డింగ్ గా గుర్తించాలని ఏలూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల కు డాక్టర్ బీఆర్ అంబేద్కర్ ప్రభుత్వ జూనియర్ కళాశాలగా పేరు మార్పు చేయించమని అంబేద్కర్ని ఏలూరు రైల్వే స్టేషన్ నుంచి మున్సిపల్ ఆఫీస్ వరకు ఊరేగింపుగా తీసుకొని వెళ్ళినందున ఆ దారికి అంబేద్కర్ రహదారిగా నామకరణం చేయాలని,ఏలూరు పెద్ద రైల్వే స్టేషన్ ఎదురుగా గల అంబేద్కర్ భవనాన్ని ఆదునికరించాలని విజ్ఞప్తి చేస్తూ వినతి పత్రం అందజేసినట్లు నవ సమాజ సొసైటీ చైర్మన్ నేతల రమేష్ బాబు తెలిపారు.ఈ కార్యక్రమంలో అఖిలభారత తపాల ఉద్యోగుల పూర్వ ఆంధ్ర ప్రదేశ్ సర్కిల్ సెక్రటరీ దాసరి నాగేంద్ర కుమార్ కొత్తల పూర్ణ మల్లికార్జున్ కంచర్ల విజయ శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

## యువత అంబేద్కర్ మార్గంలో పయనించి భవిష్యత్తును ఉన్నతంగా మార్చుకోవాలి



**పెదవేగి,మేజర్న్యూస్:** అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పెదవేగి మాజీ ఎంపీపీ రాయల విజయ వెంకట భాస్కరరావు అన్నారు. సోమవారం అంబేద్కర్ 134జయంతి ని పరిష్కరించుకొని పెదవేగి మండలం రాట్నాలకుంట గ్రామంలో గల అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి యువత అంబేద్కర్ మార్గంలో పయనించి భవిష్యత్తును ఉన్నతం గా తీర్చిదిద్దుకోవాలని ఆయన అన్నారు. భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాజ్యాంగం దేశానికే తలమానికి మని ఈ సందర్భంగా నుండి ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో రాయల కాళీ వరప్రసాద్ బాబు, ఉప్పలపాటి గోపి, మెరుగు గంగాధరరావు, మాజీ ఎంపీటీసీ సిహెచ్ శ్రీనివాస్, తేరా ప్రసాద్, గడ్డం వాసుదేవరావు తదితరులు పాల్గొన్నారు.

# అంబేద్కర్ అడుగుజాడల్లో నడవాలి

**మాజీ హోం మంత్రి తానేటి వనిత**



**ద్వారకాతిరుమల, మేజర్ న్యూస్:** ద్వారకాతిరుమల గ్రామంలోని ఎస్బిఐ కూడలిలో భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ 134వ జయంతిని ఘనముగా నిర్వహి ంచారు. ఈ వేడుక లలో మాజీ హోం శాఖ మంత్రి తానేటి వనిత ముఖ్యఅ తిథిగా పాల్గొని అంబేద్కర్ విగ్రహానికి గజ పూలమాలలు వేసి నివాళు లర్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ అంబేద్కర్ సేవలను స్మరించుకుంటూ ఆయన అడుగుజాడల్లో ప్రతి ఒక్కరూ నడవాలని అంబేద్కర్ ఆశయ సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. భారత రాజ్యాంగాన్ని నిర్మించి భారత పౌరులందరికీ స్వేచ్ఛ సమానత్వం కల్పించిన గొప్ప మహోన్నత వ్యక్తి అని కొనియాడారు.ఈ క్రమంలో మండల వైయస్ఆర్సీపీ యువ నాయకుడు బొండాడ మోహిని వెంకన్న బాబు, పోనమాల ఉమామహేశ్వరరావు, పెద్దిరెడ్డి జ్యోతి శ్రీనివాస్, పెద్దిరెడ్డి నాగేశ్వరరావు, రుద్ర శివాజీ, ఉక్కుర్తి వెంకటరావు,అచ్యుత యేసు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## పలు గ్రామపంచాయతీలలో గ్రామసభలు



**భీమడోలు,మేజర్న్యూస్:** మం డలంలోని వివిధ గ్రామ పంచాయ తీలలో సోమ వారం అంబేద్కర్ జయంతి పురస్కరిం చుకొని ప్రత్యేక గ్రామసభలను నిర్వహించారు. దీనిలో భాగంగా గుండుగొలను గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న గుండుగొలను సొసైటీ మాజీ అధ్యక్షులు వగ్వాల భాస్కర్ లిఖిత పూర్వకంగా ఇచ్చిన ఫిర్యాదులో తమ పంచాయతీకి సమీపంలో గల ఏలూరు కాలువపై ఏర్పాటుచేసిన బెయిలీ బ్రిడ్జి సమస్యను పరిష్కరించాలని కోరారు. వాస్తవానికి ఈ కార్యక్రమాన్ని రోడ్లు భవనాల శాఖ చేపట్టవలసి ఉందని, నిధుల కొరత కారణంగా ఆ పనులను తాము చేపట్టలేదని, గ్రామపంచాయతీ చేపట్టాలని కోరిందని తెలిపారు . దీని దృష్టిలో ఉంచుకొని సదరు బెయిలీ మరమ్మతు పనులను ప్రజల సౌకర్యార్థం గ్రామపంచాయతీ చేపట్టాలని కోరారు. భీమడోలు గ్రామపంచాయతీ కార్యాలయం వద్ద నిర్వహించిన కార్యక్రమానికి సర్పంచ్ సునీత మాన్సింగ్ అధ్యక్షత వహించారు. కార్యక్రమంలో పాల్గొన్న ఎంపిటిసి సభ్యులుముళ్ళగిరి జాన్సన్ మాట్లాడుతూ, తడిసిన ధాన్యాన్ని కొనేందుకు రైతు సేవా కేంద్రాలు ప్రత్యేక ఏర్పాటు చేయాలని కోరారు. దీనిపై స్పందించిన గ్రామ సచివాలయ వ్యవసాయ సహాయకులు ఆ తరహా ధాన్యం కొనుగోలుకు ప్రభుత్వం వెసలు బాటు ఇచ్చిందని తెలిపారు. కార్యక్రమంలో భీమడోలు నీటి సంఘం అధ్యక్షులు కె.వెంకటేశ్వరరావు, గ్రామ సచివాలయ కార్యదర్శి హేమ సుందర్, జడ్పిటిసి సభ్యులు తుమ్మగుంట భవానీ రంగా. పాల్గొన్నారు.

# అంబేద్కర్ రచనలు ప్రతిఒక్కరూ చదవాలి





**– నివాళులు అర్పించిన జిల్లా ఇన్ చార్జి కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి**

**ఏలూరు,మేజర్ న్యూస్ :** డా. బి.ఆర్. అంబేద్కర్ రచనలు ప్రతిఒక్కరూ చదవాలని జిల్లా ఇన్ చార్జి కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి పేర్కొన్నారు. సాంఘీక సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సోమవారం స్ధానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో డా.బి.ఆర్.అంబేద్కర్ 134వ జయంతి వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా జ్యోతి ప్రజ్వలనచేసి డా.బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి ఇన్ చార్జి కలెక్టర్ పి.ధాత్రిరెడ్డి,ఆర్.టి.సి.రీజనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడుతోపాటు పలువురు దళితనాయకులు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి అంబేద్కర్ జయంతి వేడుకలు సందర్భంగా విద్యార్ధులకు నిర్వహించిన వ్యాసరచన పోటీల్లో విజేతలకు జ్ఞాపికను, సర్టిఫికెట్లను అందజేసారు. ఈ సందర్భంగా ఇన్ చార్జి కలెక్టర్ ధాత్రిరెడ్డి మాట్లాడుతూ డా. బి.ఆర్. అంబేద్కర్ రచనలు సామాజిక న్యాయం, సమానత్వం, మానవహక్కుల గురించి అవగాహన కల్పిస్తాయన్నారు. ముఖ్యంగా విద్యార్ధులు ప్రియాంబుల్ ఆఫ్ భారత రాజ్యాంగ్యం తప్పనిసరిగా చదవాలన్నారు. ఆర్.టి.సి.రీజనల్ చైర్మన్ రెడ్డి అప్పలనాయుడు మాట్లాడుతూ దేశంలో మత, కుల,లింగ వివక్షత లేకుండా అందరూ సమానంగా జీవించే స్వేచ్ఛనిస్తూ రాజ్యాంగబద్ధం చేయడంలో డా.అంబేద్కర్ కృషి మరువలేనిదన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ అంబేద్కర్ ఆశయసాధనకోసం చిత్తశుద్ధితో పనిచేస్తున్నారన్నారు. కార్యక్రమంలో పాల్గొన్న సోషల్ వెల్ఫేర్ జెడి వి. జయప్రకాష్, డిఆర్డిఏ పిడి ఆర్. విజయరాజు, దళిత నాయకులు నేతల రమేష్ బాబు, పొలిమేర హరికృష్ణ, మెండెం సంతోష్ కుమార్, బయ్యారపు రాజేశ్వరరావు, మేతర అజేయ్ బాబు, కందుల రమేష్ తదితరులు డా.బి.ఆర్.అంబేద్కర్ సమాజానికి చేసిన సేవలు, వారి విశిష్టతను తెలియజేశారు.

ఈ సందర్భంగా విద్యార్ధినీ, విద్యార్ధులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు పలువురిని ఆకట్టుకున్నాయి. అనంతరం సీనియర్ దళిత బహుజన నాయకులు నేతల రమేష్ బాబు, దాసరి నాగేంద్రకుమారులు ఇన్ చార్జి కలెక్టర్ పి.ధాత్రిరెడ్డికి పలు అంశాలకు సంబంధించి వినతి పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో డిఆర్ఓ వి.విశ్వేశ్వరరావు, ఏలూరు ఆర్డిఓ అచ్యుత్ అంబరీష్, జిల్లా మైనారిటీ సంక్షేమ అధికారి ఎన్.ఎస్. కృపావరం, ఇరిగేషన్ ఎస్ఇ పి.నాగార్జునరావు, సెట్ వెల్ సిఇఓ ప్రభాకరరావు, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు ఎం. ముక్కంటి, దేవ కిదేవి, డిసిహెచ్ డా.పాల్ సతీష్ కుమార్, బి.సి. కార్పోరేషన్ ఈడి ఎన్ పుష్పలత, జిల్లా బి.సి.సంక్షేమ అధికారి ఆర్.వి.నా గరాణి, హౌసింగ్ పిడి సత్యనారాయణ, ఐసిడిఎస్ పిడి పి. శారద, పౌర సరఫరాల జిల్లా మేనేజరు శివరామమూర్తి, ఏలూరు తహశీల్దారు శేషగిరిరావు, సీనియర్ దళితనాయకులు లాజరస్,తోకల రాజేష్,కల పాలరవి, దనియాల శంకర్, పలువురు దళితనాయకులు పాల్గొన్నారు.

# నవభారత వికాసానికి బాటలు వేసిన దార్శనికుడు అంబేద్కర్

**– రాష్ట్ర మంత్రి కొలుసు పార్ధసారథి**



**నూజివీడు,మేజర్ న్యూస్ :** ప్రపంచంలోనే అతి పెద్ద ప్రజాస్వామ్యమైన స్వతంత్ర భారతావనిని నడిపిస్తున్న రాజ్యాంగ నిర్మాణ సారథి.. గొప్ప రాజ్యాంగాన్ని రచించి నవభారత వికాసానికి బాటలు వేసిన దార్శనికుడు డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ అని రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి కొలుసు పార్ధ సారథి పేర్కొన్నారు.

దేశంలో ప్రజల అవసరాలు, హక్కులను వెలుగులోకి తెచ్చి అన్ని వర్గాలు, కులాలు, మతాల ప్రజలకు సర్వామోదం, అంగీకరమైన రాజ్యాంగాన్ని మనకందించిన మహెూన్నత వ్యక్తి భారతరత్న డాక్టర్ బిఆర్.అంబేద్కర్ అని అన్నారు.అంటరానితనం, కుల దురహంకారంపై రాజీలేని పోరాటం చేసిన గొప్ప చైతన్య స్ఫూర్తి భారతరత్న డాక్టర్ భీమ్‌రావ్ రామ్‌జీ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా ఆ మహనీయునికి నివాళులు అర్పిస్తున్నా మన్నారు. అణగారిన కులాల సమానత్వం, సామాజిక న్యాయం కోసం జీవితాంతం పోరాడిన గొప్ప వ్యక్తి ఆయన.

నిమ్న వర్గాల ప్రజల హక్కుల కోసం జీవితమంతా శ్రమించిన, మహెూన్నత వ్యక్తి అభ్యుదయవాది డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్. ఆయనపోరాటాలు అనన్య సామాన్యం.న్యాయ కోవిదుడుగా, రాజకీయవేత్తగా, సామాజికవేత్తగా, సంఘ సంస్కర్తగా ఆయన చేసిన సేవలు అమోఘమన్నారు.

అత్యంత సామాన్య కుటుంబంలో పుట్టి, అనేక అవమానాలు, వివక్షను ఎదుర్కొంటూ అత్యున్నత స్థాయికి చేరిన బాబా సాహెబ్ జీవితం తరతరాలకూ స్ఫూర్తిదాయకమన్నారు. సాంఘిక దురాచారాలకు వ్యతిరేకంగా గళమెత్తిన ఉద్యమకారుడు అంబేద్కర్ అని మంత్రి పార్ధసారధి కొనియాడారు.

# అణగారిన వర్గాల అభ్యున్నతే అంబేద్కర్ లక్ష్యం

**– ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్**



**పెదవేగి,మేజర్ న్యూస్ :** అణగారిన వర్గాల అభ్యున్నతికి అహర్నిశలు కృషి చేసిన దార్శనికుడు డా. బి.ఆర్ అంబేద్కర్ అని, వారి ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. గార్లమడుగు పంచాయతీ పరిధిలోని ములక్కాయపాడు గ్రామంలో అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని మారుమూడి. థామస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఎమ్మెల్యే ఆవిష్కరించారు. కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే కు దళిత సంఘాల నాయకులు ఘన స్వాగతం పలికారు. మారుమూడి థామస్ మాట్లాడుతూ ప్రస్తుత రాజకీయ నాయకుల్లో ఎంతో దాతృత్వం కలిగిన నాయకులు ఎమ్మెల్యేఅని, ప్రజలకు ఎల్లవేళలా అండగా ఉండే వ్యక్తిగా, ప్రజల పట్ల ఎంతో దాతృత్వాన్ని చూపించే వ్యక్తిగా, గొప్ప నాయకత్వ లక్షణాలు కలిగిన చింతమనేని ఎమ్మెల్యే కావడం నియోజకవర్గ ప్రజల అదృష్టం అని థామస్ తెలిపారు. అనంతరం డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించిన అనంతరం పూలమాలవేసి ఘన నివాళులర్పించిన ఎమ్మెల్యే మాట్లాడుతూ సమాజంలో అన్ని వర్గాలకు డా. బి.ఆర్. అంబేద్కర్ జీవితం ఆదర్శనీయం అని, ప్రతి కూల పరిస్థితులను ఎదిరించి, నిలబడి, ఉన్నత చదువులు చదివి , భారత దేశానికే రాజ్యాంగాన్ని రచించే స్థాయికి చేరిన ఆయన జీవితం ప్రతి యువతకు ఆదర్శనీయం అని తెలిపారు. ములక్కాయపాడు గ్రామంలోని 20 పేద కుటుంబాలకు మేకలను జీవనోపాధినిమిత్తంఉచితంగా అందించనున్నట్లు ఎమ్మెల్యే చింతమనేని ప్రభాకర్ తెలిపారు. ములక్కాయపాడు గ్రామంలో డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహన్నీ ఏర్పాటు చేయడానికి సహకరించిన స్థానిక కూటమి నాయకులు, దళిత సంఘాల నాయకులు, గ్రామస్తులకు అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పెదవేగి మండల పార్టీ అధ్యక్షులు బొప్పన సుధా,టిడిపి సీనియర్ నాయకులుతాతా సత్య నారా యణ ,దళిత సంఘాలనాయకులుకాపుదాసి రవి,ప్రసాద్, నల్లమిల్లి శంకర్ ,సహాజయబాబు,వెంకటేశ్వరరావు,నాగయ్యతదితరులు పాల్గొన్నారు.

## గౌతమీ ప్రతిభ పట్టణానికే గర్వకారణయి ప్రభుత్వ విప్ నాయకర్



**నరసాపురం,మేజర్‌న్యూస్:**జూనియర్ ఇంటర్మీడియట్ ఫలితాలలో శ్రీ గౌతమి జూనియర్ కళాశాల విద్యార్థిని తరపట్ల చైతన్య 470 కు 466 మార్కులతో ప్రథమ ర్యాంకు సాధించటం పట్టణానికే గర్వకారణం అని రాష్ట్ర ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, "తరపట్ల చైతన్య విజయంతో ఇది వారి తల్లిదండ్రుల ప్రోత్సాహా నికి అధ్యాప కుల మార్గదర్శనానికి నిదర్శనం. ఇలాంటి ప్రతిభావంతులైన విద్యార్థులు రాష్ట్రాభివృద్ధికి భవిష్యత్తులో కీలకంగా ఉండాలని విశ్వసిస్తున్నాను" అని అన్నారు. సోమవారం అనంతరం చైతన్య ని వ్యక్తిగతంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా కళాశాల సిబ్బంది, తల్లిదండ్రులు స్థానిక ప్రజలు ఈ ఘనతపై హర్షాతిరేకాలు వ్యక్తం చేశారు.

## చరిత్రలో చిరస్థాయిగా అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు

**– జిల్లా ఎస్పీ కె.ప్రతాప్ శివ కిషోర్**




**ఏలూరు,మేజర్ న్యూస్ :** భారత రాజ్యాంగ శిల్పి, భారత రత్న డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ 134వ జయంతిని పురస్కరించుకుని జిల్లా పోలీస్ శాఖ ఘనంగా నివాళులర్పించారు. జిల్లా పోలీస్ కార్యాలయంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో జిల్లా ఎస్పీ కె ప్రతాప్ శివ కిషోర్ డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించి సిబ్బందికి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ప్రపంచ దేశాలలో అతిపెద్ద ప్రజాస్వామ్య దేశానికి రాజ్యాంగ నిర్మాత డా.బి ఆర్ అంబేద్కర్ దేశానికి చేసిన సేవలు చరిత్రలో చిరస్థాయిగా నిలిచిపోతాయి. సమానత్వం,మానవ హక్కులు,విద్యా స్వాతంత్ర్యం కోసం ఆయన చేసిన కృషి అపూర్వమైనది. వ్యక్తి లో ప్రతిభ ఉంటే అందరిలోని గుర్తింపు వస్తది అనడానికి నిదర్శనమే డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్‌ని, ఆయన అనేకమైనటువంటి విద్యలలో ప్రావీణ్యతను సంపాదించిన మహనీయుడు అని,బహుజన హితాయ్, బహుజన సుఖాయ్'అనే తత్వంతో ఆయన బహుళ సంస్కరణలను అమలు చేశారని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ(అడ్మిన్) ఎన్.సూర్యచంద్రరావు,ఏఆర్ అదనపు ఎస్పీ ఎన్.ఎస్.ఎస్.శేఖర్,ఏఆర్ డీఎస్పీ చంద్రశేఖర్, డి టి సి డీఎస్పీ ప్రసాద రావు, ఎస్.బి ఇన్స్పెక్టర్ మల్లేశ్వర రావు,ఆర్.ఐ.పవన్ కుమార్,డి సిఆర్‌బి ఎస్ఐ రాజారెడ్డి,ఆర్.ఎస్.ఐ భాస్కర రావు,ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

## దాహార్తి తీర్చేందుకు చలివేంద్రం

**ఎలక్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ మధు కుమార్**



**నర్సాపురం, మేజర్‌న్యూస్ :** వేసవికాలం దృష్ట్యా ప్రయాణి కుల దాహార్తి తీర్చేందుకు చలి వేంద్రం ఏర్పాటు చేసినట్లు ఎల క్ట్రికల్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ కే మధు కుమార్ తెలిపారు. సోమ వారం స్ధానిక ఎలక్ట్రికల్ గెస్ట్ హౌస్ సమీపంలో హైవేపై చలివేంద్రాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఇటీవల కాలంలో ఈ హైవేపై ప్రయాణికుల సంఖ్య పెరిగిందని తూర్పు, పశ్చిమ, కృష్ణా జిల్లాల ప్రయాణికులు ఎక్కువగా వెళ్తున్నారని అన్నారు. మార్గమధ్యంలో తాగునీటి కోసం ఇబ్బంది పడకుండా ఈ ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. ఏపీ ఎస్ సి బి ఎస్సీ ఎస్టీ ఎంప్లాయిస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఏ డి ఈ లు ఓంకార్, రామకృష్ణ, ఏ ఈ లు సుధాకర్, ప్రభాకర్ రావు, బాబ్జి అసోసియేషన్ అధ్యక్ష కార్యదర్శులు నరేంద్ర శ్రీనివాస్, కే సురేష్ తదితరులు పాల్గొన్నారు.